## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:03 | శుక్రవారం సెప్టెంబర్ 18,2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


### అమెరికా నుంచి 100% టారిఫ్ ముప్పు..

# భారత్ రియాక్షన్ ఇదే

## అమెరికాలో 100% టారిఫ్ బిల్లుకు ఆమోదం

- ట్రంప్ సంతకం చేస్తే భారత్‌పై సుంకాల ముప్పు
- బిల్లును గమనిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- ఇంధన భద్రతకు భారత్ కట్టుబాటు
- వివిధ వనరుల నుంచి చమురు దిగుమతులు



రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే దేశాల ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లకు వీలుకల్పించే బిల్లుకు అమెరికా చట్టసభల్లో ఆమోదం లభించింది. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేస్తే.. భారత్‌పై నూరుశాతం సుంకాలు పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ ఆంక్షల బిల్లును ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని వెల్లడించింది.

"గతంలో చెప్పినట్టుగానే భారత్ తన 140 కోట్లమంది ప్రజలకు ఇంధన భద్రతను కల్పించడానికి కట్టుబడి ఉంది. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా వేర్వేరు వనరుల నుంచి ఇంధన దిగుమతులను కొనసాగిస్తాం. రష్యాతో చమురు వాణిజ్యం అంశంపై అమెరికా ప్రతినిధులతో ఇప్పటికే చర్చించాం. ద్వైపాక్షిక సంబంధాలపై మాత్రమే కాకుండా అంతర్జాతీయ ఇంధన మార్కెట్ల స్థిరత్వంపై కూడా ఈ బిల్లు ప్రభావం చూపించే అవకాశం ఉందని స్పష్టంగా తెలియజేశాం.


పేజి 2లో ▶


# 25 ఏళ్ల నిస్వార్థ సేవ..

## మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

- మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ
- 25 ఏళ్ల ప్రజా సేవను ప్రముఖుల ప్రస్తావన
- సుపరిపాలనతో నూతన ప్రమాణాలు: ముర్ము
- మోదీ జీవితం కోట్ల మందికి స్ఫూర్తి: అమిత్ షా
- 25 ఏళ్ల సేవతో భారత్ అభివృద్ధికి వేగం: చంద్రబాబు
- మౌలిక వసతులు, రైల్వేల్లో పురోగతి: పవన్ కల్యాణ్
- ఏపీ ప్రాజెక్టులకు కేంద్ర మద్దతు: పవన్ కల్యాణ్
- మోదీకి ఆయురారోగ్యాలు కలగాలని కంగనా ఆకాంక్ష
- దేశంపై ప్రేమను ప్రతిబింబించే ప్రస్థానం: చిరంజీవి



ప్రధాని మోదీ హయాంలో దేశం ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కొనియాడారు. నేడు ప్రధాని పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. 25ఏళ్లుగా మోదీ చేసిన ప్రజా సేవలను ప్రస్తావిస్తూ సినీ, రాజకీయ ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. గడిచిన 25 ఏళ్లలో ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా సుపరిపాలనను అందించారు. ఎన్నో నూతన ప్రమాణాలను నెలకొల్పారు. ఈ ప్రజా సేవను మరింతకాలం కొనసాగించేలా మీరు ఆరోగ్యంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా" – రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

"కర్తవ్యాన్నే సాధనగా, దేశసేవనే జీవిత ధ్యేయంగా మలుచుకుని సాగుతున్న మోదీ జీవితం కోట్ల మందికి స్ఫూర్తి. మీ నాయకత్వంలో దేశం ప్రగతిపథంలో నూతన శిఖరాలను అధిరోహించాలని.. 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు సాగాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" – కేంద్ర హోంమంత్రి అమిత్ షా


పేజి 2లో ▶


# మా కుటుంబ ఆస్తులు..

## రేవంత్ ఆస్తులపై విచారణకు సిద్ధమా?: కేటీఆర్

### 1000 ఎకరాల ఫామ్‌హౌస్ ప్రచారంపై అభ్యంతరం

కేసీఆర్‌కు 67 ఎకరాలే ఉన్నాయని కేటీఆర్ వ్యాఖ్య



- తప్పుడు ప్రచారానికి రేవంత్ క్షమాపణ చెప్పాలని డిమాండ్
- తమ కుటుంబ ఆస్తులపై విచారణకు సిద్ధమని వెల్లడి
- రేవంత్ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా? అని ప్రశ్న
- చట్టప్రకారం కేసీఆర్ భూములు కొనుగోలు చేశారని వ్యాఖ్య

### అన్యాయాన్ని ఎదిరించడం

# తెలంగాణ గడ్డ స్వభావం



హైదరాబాద్: తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నట్లు చెప్పారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు.


మిగతాది 2లో


### పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష

# తేదీలు విడుదల





మిగతాది 2లో







### దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం

## జరుగుతుందో ప్రధాని చూపించారు: చంద్రబాబు

- భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారబోతోంది: చంద్రబాబు
- 80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం
- 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడి
- 11 కోట్ల మందికి పీఎం కిసాన్ లబ్ధి
- రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ
- కొవిడ్ సమయంలో ఉచిత వ్యాక్సిన్లు
- 101 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ల పంపిణీ




మిగతాది 2లో


### రాత పరీక్ష ద్వారానే వెటర్నరీ అసిస్టెంట్

# సర్జన్ పోస్టుల భర్తీ





మిగతాది 2లో


- వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు రాత పరీక్ష తప్పనిసరి
- నోటిఫికేషన్ తర్వాత నియామక ప్రక్రియ ప్రారంభం
- మెరిట్ ఆధారిత వెయిటేజ్ విధానానికి స్వస్తి

# సంపాదకీయం

## నీలి విప్లవంలో నవభారత శకం

'సబ్‌కా సాథ్.. 'సబ్‌కా వికాస్.. 'సబ్‌కా విశ్వాస్.. 'సబ్‌కా ప్రయాస్' అనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వ తారకమంత్రం. భారతదేశ అభివృద్ధి ప్రస్థానాన్ని అది సదా సార్వజనీనంగా, సర్వతోముఖంగా నిలుపుతోంది. గడచిన పాతికేళ్లలో కోట్లాది ప్రజల, ప్రత్యేకించి పేద-–అణగారిన వర్గాలవారి జీవితాలను మోదీ తన విశిష్ట పాలనా దక్షతతో అమితంగా ప్రభావితం చేశారు. ఆర్థిక ప్రగతిపై ఆయన విధానం అందరికీ ఆదర్శప్రాయం. వెనుకబడిన జిల్లాలను 'ఆకాంక్షాత్మక జిల్లాలు'గా, సరిహద్దు గ్రామాలను 'సమర్థ-–ప్రథమ గ్రామాలు'గా, ఈశాన్య ప్రాంతాన్ని 'అష్టలక్ష్మి'గా అభివర్ణించడం ఆయన పరిణామాత్మక దృక్పథానికి ప్రతీక. ఈ విధానం భౌగోళిక వివక్షను సాధికారతగా రూపుదిద్ది, వికసిత భారత్ దిశగా ప్రస్థానంలో వివిధ వర్గాల క్రియాశీల భాగస్వామ్యానికి బాటలు వేసింది. 'పీఎం జన్మాన్, పీఎం జన్-ధన్, పీఎం- గరీబ్ కల్యాణ్ యోజన' వంటి పథకాలే ఈ విజయానికి నిదర్శనం. వీటితో పాటు ఇతరత్రా అమలుపరుస్తోన్న కార్యక్రమాలు కూడా సార్వజనీన ప్రగతి, సామాజిక సాధికారతపై ప్రధానమంత్రి నిబద్ధతను చాటిచెబుతున్నాయి. కనుకనే దేశవ్యాప్తంగా 25 కోట్ల మంది పేదరికం నుంచి విముక్తి పొందారు. ఈ అపూర్వ పురోగతి మన జాతి జీవనంలోనే కాకుండా సమస్త మానవాళి చరిత్రలో కూడా ఒక చిరస్మరణీయ మలుపు. ప్రపంచవ్యాప్తంగా పేదరికం, ఆకలి దప్పుల నుంచి నిరుపేదలు శాశ్వతంగా బయటపడే రోజు త్వరలోనే తప్పక వస్తుందనడానికి ఈ భారత విజయం ఒక శుభ సంకేతం.

ఈ సార్వజనీన వృద్ధికి మరింత భరోసా, సుస్థిరత కల్పించేందుకు ప్రధాని మోదీ 'నీలి ఆర్థిక వ్యవస్థ'పై దృష్టి సారించారు. హరిత విప్లవం 1960ల్లో దేశ ప్రజల క్షుద్బాధను తీర్చింది. తదాదిగా ప్రపంచ ఆహార భద్రతలో భారత్ పాత్ర మరింత పటిష్ఠమవుతోంది. బియ్యం, గోధుమలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాల ఉత్పత్తిలో భారత్ నేడు ప్రపంచ అగ్ర దేశాలలో ఒకటిగా నిలిచింది. హరిత విప్లవం శ్వేత విప్లవంతో దేశంలో పాల కొరత తీరిపోయింది. పాడి ఉత్పత్తులపై మన పరాధీనత తొలగిపోయింది. భారత్ ఇప్పుడు పాడి ఉత్పత్తులలో ప్రపంచ అగ్రగామిగా వెలుగొందుతోంది. ఈ ఆహారోత్పత్తి విజయాలతో ప్రజల్లో, ముఖ్యంగా బాలల్లో పోషకాహార లోపం గణనీయంగా తగ్గింది.

మన విజయగాథలో ఇవాళ నీలి విప్లవం మరో ఉజ్వల అధ్యాయంగా నిలుస్తోంది. ప్రకృతి మాత కరుణతో మన దేశానికి 11,000 కిలోమీటర్లకు పైగా తీరప్రాంతం సమకూరింది. ప్రాచీన కాలం నుంచీ సముద్రయానం, విదేశీ వాణిజ్యంలో మనకొక సుసంపన్న సంప్రదాయం కూడా ఉంది. అలాగే, మనకు మన భూభాగాల పరివేష్ఠిత సముద్రాలలో దాదాపు 24 లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యంతో ప్రత్యేక ఆర్థిక మండలం (ఈఈజడ్) కూడా ఉంది. సముద్ర సంపదపరంగానూ ప్రపంచంలో భారత్ కీలక స్థానంలో నిలుస్తోంది. ప్రధాని మోదీ ప్రభుత్వం 2019లో మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల మంత్రిత్వశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. ఆ విధంగా మత్స్య రంగం తొలిసారి ఒక మంత్రిత్వశాఖ పరిధిలోకి వచ్చింది. ఈ నేపథ్యంలో "మన జాతీయ పతాకంలోని నీలి చక్రం 'నీలి విప్లవం'- అంటే సముద్ర ఆర్థిక వ్యవస్థ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తోంది" అని నరేంద్ర మోదీ అభివర్ణించారు. భారత మత్స్య- జల సాగు రంగం (ఆక్వా కల్చర్/ ఫిషరీస్ సెక్టార్) గడచిన దశాబ్ద కాలంలో మన ఆర్థిక వ్యవస్థలో ఒక వాస్తవిక ఉషోదయ రంగంగా ఆవిర్భవించింది. అంతర్జాతీయంగా చేపల ఉత్పత్తిలో సుమారు 8 శాతం వాటాతో మన దేశం నేడు రెండో స్థానంలో ఉంది. ఇంచుమించు 3 కోట్ల మంది జాలర్లు, చేపల పెంపకందారుల జీవనోపాధికి ఇప్పుడిది ఒక పెద్ద ఆసరాగా ఉంది. అంతేకాకుండా దేశంలో ఆహార భద్రతకూ ఈ రంగం గణనీయంగా దోహదం చేస్తోంది. 2024--–25లో మన చేపల ఉత్పత్తి సామర్థ్యం 195 లక్షల టన్నుల స్థాయిని మించిపోయింది. ఈ భారీ ఉత్పత్తి మత్స్య రంగం అద్భుత పురోగమనాన్ని స్పష్టం చేస్తోంది.

మత్స్య, -పశుసంవర్ధక, -పాడిపరిశ్రమల మంత్రిత్వ శాఖ ఇటీవల ఒడిషాలో, లక్షదీవులలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు నేను హాజరయ్యాను.

## దొంగతనం కేసులో యువకుడు అరెస్ట్

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 17 ద్వారకాతిరుమల**



దొంగతనం కేసులో నిందితుడిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ టి సుధీర్ తెలిపారు. ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో సీరియల్ నెంబర్. 72/2026 యు/ఏ 331(2), 305(ఏ) కింద కేసు నమోదైంది. తిరుమలంపాలెం గ్రామానికి చెందిన మిడతా లక్ష్మణరావు ఇంట్లో ఈ ఏడాది మార్చి 15న మధ్యాహ్నం 70 వేల నగదు, వెండి వస్తువులు చోరీ అయ్యాయని ఫిర్యాదు అందింది.ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు, డీఎస్పీ డి.శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, భీమడోలు సీఐ పి.కృష్ణ పర్యవేక్షణలో ద్వారకాతిరుమల ఎస్ఐ టి సుధీర్, సిబ్బందితో కలిసి నిందితుడిని గురువారం అరెస్ట్ చేశారు. నిందితుడు తిరుమలంపాలెం గ్రామానికి చెందిన చెల్లింకల శ్రీధర్ (19)గా గుర్తించారు. చిన్న వయస్సులోనే జూదం అలవాటు పడి దొంగతనాలు చేస్తున్నట్లు విచారణలో తేలిందని ఎస్ఐ తెలిపారు.నిందితుడి నుంచి మొత్తం 244 గ్రాముల వెండి వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 103 గ్రాముల వెండి పట్టీల జత, 43 గ్రాముల వెండి గ్లాసు, 63 గ్రాముల వెండి కుందుల జత, 35 గ్రాముల వెండి కుంకుమ భరిణె ఉన్నాయి.

## ఈనెల 18న ఉద్యోగులు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే :

**కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, సెప్టెంబర్ 17: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 18న ఉద్యోగుల గ్రీవెన్స్ డే, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక గ్రీవెన్స్ డే ను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతినెలా మూడో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఈనెల 18వ తేదీ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

## దేశ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో ప్రధాని చూపించారు:

మొదటి పేజీ తరువాయి

వారణాసి: భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారబోతోందని.. దీన్ని ఎవరూ ఆపలేరని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. వారణాసిలో నిర్వహించిన సేవా సంకల్ప్ అభియాన్‌లో ఆయన మాట్లాడారు. "దేశంలో 80 కోట్ల మందికి ఉచిత రేషన్ బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ప్రతి పేదవాడికి తాగునీరు అందించాలనేదే ప్రధాని లక్ష్యం. సుమారు 11 కోట్ల మంది పీఎం కిసాన్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. మధ్యవర్తులు లేకుండా రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ అవుతున్నాయి.

### కాశీ విశ్వనాథుడికి సీఎం చంద్రబాబు పూజలు

కొవిడ్ సంక్షోభంలోనూ ప్రధాని మోదీ మంచి పాలన అందించారు. ఆ సమయంలో 140 కోట్ల మందిని ఆయన కాపాడారు. ఉచితంగా దేశ ప్రజలకు కొవిడ్ వ్యాక్సిన్లు వేశారు. ప్రపంచంలోని 101 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్లు పంపారు. గతంలో భారత్ ఆయుధాలను దిగుమతి చేసుకునేది. ప్రస్తుతం దేశంలోనే ఆయుధాల ఉత్పత్తి జరుగుతోంది. టెక్నాలజీని అర్థం చేసుకున్న ఏకైక ప్రధాని మోదీనే. మహిళలే కేంద్రంగా దేశంలో అభివృద్ధి జరుగుతోంది. బేటీ బచావో.. బేటీ పడావో, ఉజ్వల సహా తదితర పథకాల ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతోంది. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు చట్టం చేశారు. భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటే ఏం జరుగుతుందో ప్రధాని చూపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పారు. దేశంలో తీవ్రవాదం లేకుండా చర్యలు చేపట్టారు. సుదీర్ఘకాలం నలిగిన అయోధ్య సమస్యను పరిష్కరించారు" అని చంద్రబాబు కొనియాడారు.

## కేసీఆర్‌కు వందల ఎకరాలుంటే అఫిడవిట్‌లో తప్పులు రాశారా?: మంత్రి పొంగులేటి

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఉద్యమకారులకు అప్పులే మిగిలాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉద్యమకారులకు ఆస్తులు తగ్గితే.. కేసీఆర్ కు రూ.లక్షల కోట్లు వచ్చాయని ఆరోపించారు. సీఎం రేవంత్, ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శల నేపథ్యంలో పొంగులేటి స్పందించారు.

"2004 వరకు కేసీఆర్‌కు ఒక్క ఎకరా భూమి కూడా లేదు. ఎకరా భూమి కూడా లేదని ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కేసీఆర్‌కు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఎన్నికల అఫిడవిట్ ద్వారా కల్వకుంట్ల ముఠా అడ్డంగా దొరికింది. పుట్టుకతోనే కేసీఆర్‌కు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. అలాంటప్పుడు అఫిడవిట్‌లో తప్పులు రాశారా?లేకుంటే ప్రజలకు అబద్ధాలు చెబుతున్నారా?ఉద్యమకారుల త్యాగాల పునాదులపై రూ.లక్షల కోట్ల ఆస్తులు సంపాదించారు" అని పొంగులేటి ప్రశ్నించారు.

## యూట్యూబర్ వైష్ణవి భర్త దారుణహత్య

మొదటి పేజీ తరువాయి

యూట్యూబర్ వైష్ణవితో హరిబాబు(ఫైల్ ఫొటో)

నిజామాబాద్: నిజామాబాద్ నగరంలో ఓ వ్యక్తి దారుణహత్యకు గురైన ఘటన కలకలం సృష్టించింది. నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద యూట్యూబర్ వైష్ణవి భర్త హరిబాబుని దుండగులు కొబ్బరిబోండాలు నరికే కత్తితో దారుణంగా హత్య చేశారు. ముగ్గురు వ్యక్తులు దాడిలో పాల్గొన్నట్టు పోలీసులు గుర్తించారు. పాత కక్షల నేపథ్యంలోనే హత్య జరిగినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హరిబాబు మృతదేహాన్ని పోలీసులు జీజీహెచ్ మార్చురీకి తరలించారు.

### వైష్ణవి హత్య కేసులో హరిబాబు నిందితుడు..

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి (19), కోరుట్ల పట్టణం ఏసుకోనిగుట్టకు చెందిన చిత్తరి హరిబాబు(26)కి వివాహం జరిగింది. నాలుగు నెలల గర్భిణిగా ఉన్న వైష్ణవి గొంతు నులిమి, చేతులు, నుదిటిపై కత్తితో పొడిచి హత్య చేసినట్లు హరిబాబుపై ఆరోపణలున్నాయి. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు హరిబాబును అరెస్టు చేశారు. ప్రస్తుతం బెయిల్‌పై జైలు నుంచి బయటికొచ్చిన నిందితుడు ఇవాళ దారుణహత్యకు గురయ్యాడు.

## మా కుటుంబ ఆస్తులు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ సీఎం రేవంత్‌రెడ్డి విష ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేసీఆర్‌కు 67 ఎకరాలు మాత్రమే ఉందని అసెంబ్లీ సాక్షిగా సీఎం అంగీకరించారని చెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

"ఇన్ని రోజులు విష ప్రచారం చేసినందుకు కేసీఆర్‌కు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి. కేసీఆర్ పుట్టినప్పటి నుంచి మా కుటుంబ ఆస్తులెన్నో విచారణకు మేం సిద్ధం. రేవంత్ పుట్టినప్పుడు ఆయన ఆస్తులెన్ని.. ఇప్పుడు ఎన్నో విచారణకు సిద్ధమా? కేసీఆర్‌కు వ్యవసాయం అంటే మక్కువ. సీఎంగా ఉన్నా వ్యవసాయం చేశారు. రేవంత్‌లా భూమిని ఆయన ఆట వస్తువుగా చూడలేదు. చట్టప్రకారం కేసీఆర్ కొనుగోలు చేసిన భూములపై సీఎం బురద చల్లుతున్నారు. ఈ క్రమంలో రేవంత్ సెల్ఫ్ గోల్ వేసుకున్నారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాలు ఉండేవి. అప్పట్లోనే కేసీఆర్ ఇల్లు రెండెకరాల్లో ఉండేది. చింతమడకలోని ఆ ఇంటిని కూడా ప్రభుత్వ స్కూల్‌కి ఇచ్చారు. ఎన్ని ఆరోపణలు చేసినా 22ఏ బాధితుల పక్షానే నిలబడతాం. ప్రభుత్వం చేసిన తప్పులను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటాం" అని కేటీఆర్ అన్నారు.

## అన్యాయాన్ని ఎదిరించడం తెలంగాణ గడ్డ స్వభావం

మొదటి పేజీ తరువాయి



"నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు. అస్థిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల చైతన్యాన్ని రగిల్చింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు.. చివరి దశలో రజాకారుల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి. భారతదేశంలో అంతర్భాగం కావాలన్న ఆకాంక్ష ప్రజల్లో బలపడింది. రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తి కోసం కమ్యూనిస్టులు పోరాడారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకు నెహ్రూ, పటేల్ నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారు. ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భమది. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నాం. తెలంగాణ పొరుగు రాష్ట్రాలతోనే కాదు.. ప్రపంచంతో పోటీ పడుతోంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలు. దేశ తలసరి ఆదాయం కంటే ఇది 91 శాతం అధికం. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా కోసం న్యాయ పోరాటం చేస్తున్నాం. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు చేపట్టాం." అని రేవంత్ వివరించారు.

## అమెరికా నుంచి 100% టారిఫ్ ముప్పు.. భారత్ రియాక్షన్ ఇదే

మొదటి పేజీ తరువాయి

భారత వాణిజ్య, ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించుకోవడానికి అవసరమైన అన్ని చర్యలను భారత ప్రభుత్వం తీసుకుంటుందని యూఎస్‌కు ఇప్పటికే చెప్పాం. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే భారత వాణిజ్యంపై పడే ప్రభావాలను ఎదుర్కొనేందుకు సంబంధిత సంస్థలతో కలిసి పనిచేస్తున్నాం" అని కేంద్ర విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

## 25 ఏళ్ల నిస్వార్థ సేవ..

### మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

"దేశ చరిత్రలో అత్యధిక కాలం ప్రధానిగా మీ నాయకత్వం నిజంగా చరిత్రాత్మకం. గుజరాత్ ముఖ్యమంత్రి నుంచి ఒక గొప్పప్రజాదరణ పొందిన ప్రధానిగా దేశాన్ని నడిపించడం వరకు.. 25 ఏళ్ల మీ ప్రజాసేవ భారత్ అభివృద్ధి ప్రయాణానికి నూతన వేగాన్ని ఇచ్చింది. మీ సేవాగుణం, మీ సంకల్పం, మీ సుపరిపాలన, మీ విజన్.. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల్లో స్ఫూర్తి నింపుతోంది. భరతమాత సేవలో నిరంతరం శ్రమిస్తున్న మీకు ఆ వేంకటేశ్వర స్వామి ఆయురారోగ్యాలను ప్రసాదించాలని కోరుకుంటున్నా" – ఏపీ సీఎం చంద్రబాబు

"దేశానికే అంకితమైన జీవితం మీది. 25 ఏళ్ల సుదీర్ఘ నిస్వార్థ ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు. ఒక చిన్న ఇంటి నుంచి దేశ అత్యున్నత పదవి వరకు సాగిన మీ ప్రయాణం అభినందనీయం. మీ నాయకత్వంలో మౌలిక సదుపాయాలు, రైల్వేలు, డిజిటల్ ఇండియా, రక్షణ రంగాల్లో దేశం అపూర్వమైన పురోగతి సాధించింది. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి.. ముఖ్యంగా అమరావతి, పోలవరం, విశాఖపట్నం ఇండస్ట్రియల్ కారిడార్, భోగాపురం విమానాశ్రయం వంటి ప్రాజెక్టులకు మీరు అందిస్తోన్న మద్దతు వెలకట్టలేనిది. 'వికసిత భారత్ 2047' సాధనలో కేంద్రం, ఏపీ కలిసి ముందుకు సాగుతాయి" – ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ (ఝఝఅ ఝశ్రీఝఅ)

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు మీకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించి, నిరంతరం దేశ సేవ చేసే శక్తిని అందించాలని ప్రార్థిస్తున్నాను. మీ నాయకత్వంలో అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించాలనే సంకల్పం మరింత శక్తిమంతంగా మారాలి" – ఎంపీ కంగనా రనౌత్

"ప్రధాని నరేంద్రమోదీకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. మీ రాజకీయ ప్రస్థానం, మీ సంకల్పం, క్రమశిక్షణ.. అన్ని మీకు దేశంపై ఉన్న ప్రేమను ప్రతిబింబిస్తాయి. మీరు ఎప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నా. మరెన్నో ఏళ్ల పాటు మీరు మన దేశానికి సేవ చేయాలని ఆకాంక్షిస్తున్నా" – చిరంజీవి.

## పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలు విడుదల

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పోలీసు ఉద్యోగాలకు రాత పరీక్ష తేదీలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ నియామక మండలి (టీఎస్ఎల్‌పీఆర్‌బీ) విడుదల చేసింది. ఎస్ఐ అభ్యర్థులకు నవంబర్ 29న, కానిస్టేబుల్ పోస్టులకు డిసెంబర్ 20న రాత పరీక్ష నిర్వహించనున్నట్టు గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. హోంశాఖ పరిధిలోని పోలీస్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్‌పీఎఫ్), అగ్నిమాపక, జైళ్ల శాఖల్లో 7,437 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. పోలీసు ఉద్యోగాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5,77,064 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్టు తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ (ఝూూ=డీ) ఛైర్మన్ వి.వి శ్రీనివాసరావు తెలిపారు. ఇందులో ఎస్ఐ పోస్టులకు 1,60,756 మంది, కానిస్టేబుల్ పోస్టులకు 3,89,356 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వివరించారు.

## రాత పరీక్ష ద్వారానే వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ

మొదటి పేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో ఏపీపీఎస్సీ ద్వారా వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీకి రాత పరీక్షను తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీపీఎస్సీ ద్వారా నియామకం కోసం నోటిఫికేషన్ విడుదలైన తర్వాత వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభం కానుంది. సుదీర్ఘకాలంగా అనుసరిస్తున్న మెరిట్ ప్రాతిపదికన వెయిటేజ్ పద్ధతిని కాకుండా రాత పరీక్ష ద్వారా నియామక ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మెరిట్ ఆధారంగా నియామక ప్రక్రియ ఉండాలని ఈనెల 13, 14న జారీ చేసిన ఉత్తర్వులు రద్దు చేస్తూ తాజా జీవోను పశుసంవర్ధక శాఖ గురువారం విడుదల చేసింది.

## దేవుడా అభ్యంతరమా.. నీ సొమ్ము తినేస్తే..

రూ.86.21 కోట్లకు లెక్కలు ఎక్కడ?

దేవాదాయ శాఖలో అవినీతి భోజ్యం

జంగారెడ్డిగూడెంలో మద్ది ఆలయం

ఏలూరు: జిల్లాలోని ఆలయాల్లో ఆడిట్ అభ్యంతరాలు కొండలా పేరుకుపోయాయి. 2024-25 వరకు 154 దేవాలయాల్లో రూ.86.21 కోట్ల విలువైన అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఇంత పెద్ద సంఖ్యలో మిగిలిన జిల్లాల్లో లేవు. దీనిపై వివరణ ఇవ్వడానికి ఈవోలు ముందుకు రావడం లేదు. దేవాదాయ శాఖ జిల్లా అధికారులు అడగడం లేదు. కామవరపుకోట, లింగపాలెం, కొయ్యలగూడెం, ముసునూరు, టి.నరసాపురం, ద్వారకాతిరుమల, మండవల్లి, జీలుగుమిల్లి మండలాల్లోని దేవాలయాల్లో రూ.20 లక్షల నుంచి రూ.కోటి లోపు, మిగిలిన మండలాల్లో రూ.కోటికిపైగా అభ్యంతరాలు ఉన్నాయి.

భక్తులు దేవుడిపై నమ్మకంతో కానుకలు సమర్పిస్తారు. ఇదే ఏ గుడికైనా ప్రధాన ఆదాయం. భూముల కౌలు, దుకాణాల లీజులు, కల్యాణ మండపాల అద్దెల రూపేణా కొంత సమకూరుతుంది. ఈ ఆదాయాన్ని హారతి కర్పూరంలా కరిగించేస్తున్నారు. పొంతన లేని ఖర్చులు రాసేసి దేవుడి సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. 6 (ఏ), బీ, సీ, డీ పరిధిలోని అన్ని ఆలయాల్లో కలిపి 28,592 అభ్యంతరాలు వ్యక్తమైతే వాటిల్లో సగానికి కూడా సమాధానాలు రాలేదని తెలిసింది. జిల్లాలో సహాయ కమిషనర్, ప్రధాన దేవాలయాల ఈవోలు వాటికి బాధ్యత వహించాల్సి ఉంది.

### మచ్చుకు కొన్ని..

జంగారెడ్డిగూడెంలోని మద్ది ఆంజనేయస్వామి, పారిజాతగిరి వెంకటేశ్వరస్వామి, ఏలూరు ఆర్ఆర్‌పేట వెంకటేశ్వరస్వామి, రాట్నాలమ్మ, కొల్లేటికోట, ఆగిరిపల్లి లక్ష్మీనరసింహస్వామి ఇలా ప్రముఖ దేవాలయాల్లో ఉత్సవాలు, కల్యాణాలు, అన్నదానం, పూజల పేరుతో భారీగా లెక్కలు రాశారు. వాటికి బిల్లులు లేవని తేల్చారు.

కొన్ని చోట్ల అవసరానికి మించి సిబ్బంది పనిచేస్తున్నారు. వారి జీతాల చెల్లింపులకు

# మంచిర్యాల జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17, 2026:**





జిల్లాలో జ్ఞాన భారతం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జ్ఞాన భారతం సంబంధిత జిల్లాస్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ అధికారులు, విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, అరుదైన మాన్యుస్క్రిప్ట్‌లను గుర్తించి భద్రపరచే ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, విద్యా సంస్థలు, దేవాలయాలు, మఠాలు, పరిశోధనా సంస్థలు, వ్యక్తుల వద్ద అందుబాటులో ఉన్న పురాతన గ్రంథాలు, తాళపత్ర గ్రంథాలు, చారిత్రక ప్రాధాన్యత కలిగిన మాన్యుస్క్రిప్ట్‌లను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో గుర్తించి భద్రపరిచే కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ప్రజల వద్ద ఉన్న అరుదైన గ్రంథాలు, పాత పత్రాలు, తాళపత్ర గ్రంథాల సమాచారాన్ని అధికారులకు అందించాలని తెలిపారు. మన సంస్కృతి, సాంప్రదాయాలు, నాగరికత సంబంధిత గ్రంథాలు, ఇన్స్క్రిప్షన్స్ , శిలా శాసనాలు సంబంధిత పత్రాలు ఎవరి దగ్గరైనా ఉన్నట్లయితే జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో సంబంధిత కళాశాలల విద్యార్థులకు జ్ఞాన భారతం కార్యక్రమం సంబంధించి అవగాహన కల్పించి, జిల్లాలోని మారుమూల ప్రాంతాల సంబంధిత గ్రంథాలు ఏమైనా ఉన్నట్లయితే వారి ద్వారా సేకరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని పురాతన దేవాలయాలు, మసీదులు, చర్చిలలో అందుబాటులో ఉన్న ప్రాచీన గ్రంథాలను కుల, మత, వర్గ భేదాలకతీతంగా సమాచారాన్ని అందించాలని, సంబంధిత పత్రాలను డిజిటలైజేషన్ చేసి భద్రపరచడం జరుగుతుందని, తద్వారా జిల్లా చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, సంప్రదాయాలు, స్థానిక వారసత్వానికి సంబంధించిన విలువైన సమాచారాన్ని భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉంచడమే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటేందుకు జ్ఞాన భారతి కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. గుర్తించిన మాన్యుస్క్రిప్ట్‌లను శాస్త్రీయ పద్ధతులలో డిజిటలైజేషన్ చేసి, వాటి సమాచారాన్ని రక్షించడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కేంద్రీకృత ప్రదేశంలో భద్రపరిచి, కేంద్రీకృత డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జ్ఞాన భారతం జిల్లా స్థాయి కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, జిల్లా పౌర సంబంధాల అధికారి యం.కృష్ణమూర్తి, జిల్లా అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనది,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17, 2026:**






సమాజ నిర్మాణంలో విశ్వకర్మల పాత్ర ఎంతో విశిష్టమైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి. రాములు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి లతో కలిసి హాజరై విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ భారతీయ పురాణాలు, ఇతిహాసాలు, సంప్రదాయాలలో విశ్వకర్మను దైవ శిల్పిగా, నిర్మాణకర్తగా గౌరవిస్తారని తెలిపారు. అనేక దివ్య నిర్మాణాలు, ఆయుధాలు, నగరాలు, శిల్పాలను రూపొందించినవారిగా పురాణాలలో విశ్వకర్మ ప్రస్తావన ఉందని, భారతీయ శిల్పకళ, వాస్తుకళ, నిర్మాణ నైపుణ్యాల సంప్రదాయానికి ప్రతీకగా భావిస్తారని తెలిపారు. విశ్వకర్మ సమాజానికి చెందిన వృత్తిదారులు వడ్రంగి, కమ్మరి, స్వర్ణకారులు, కంచరి, శిల్పకళ తదితర సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి అవసరమైన వస్తువులు, పనిముట్లు, నిర్మాణాలు, కళాఖండాలను రూపొందిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నిర్మాణ రంగంతో పాటు వివిధ వృత్తులు, కళలు కాలానుగుణంగా ఎంతో అభివృద్ధి చెందాయని, నేటి తరం మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా కొత్త నైపుణ్యాలను నేర్చుకోవాలని తెలిపారు. సంప్రదాయ కళలు, వృత్తులను పరిరక్షించడంతో పాటు కొత్త కళలు, నైపుణ్యాలను నేర్చుకోవడం ద్వారా యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు, పారిశ్రామిక శిక్షణ సంస్థలు వంటి సాంకేతిక, వృత్తి విద్యా సంస్థల ద్వారా అందిస్తున్న శిక్షణా అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.డి.సి.పి. ఏ. భాస్కర్, మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో వివిధ వృత్తుల వారి సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. సంప్రదాయ వృత్తులను కొనసాగిస్తూ సమాజానికి సేవలందిస్తున్న విశ్వకర్మ వృత్తిదారుల పాత్ర అభినందనీయమని తెలిపారు.అనంతరం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్ లతో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, విశ్వకర్మ సంఘాల ప్రతినిధులు, వృత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో భజన కార్యక్రమాలు





ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అమనగల్ మున్సిపాలిటీ ప్రరీదిలోని శ్రీ భక్త మార్కెండెయ భజన మండలి ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా ఒక గొప్ప ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము.

అమనగల్ లో అన్ని వినాయక మండపాలను సందర్శిస్తూ, ప్రతిరోజూ ఒక్కో వినాయక మండపం వద్ద భజన కార్యక్రమాన్ని నిర్వహించాలనే గొప్ప సంకల్పంతో గత కొన్ని సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము.

ఈ సంవత్సరం శ్రీ భక్త మార్కెండేయా దేవాలయంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.

ప్రస్తుతం భజన సంప్రదాయం క్రమంగా కనుమరుగవుతున్న పరిస్థితుల్లో, ప్రతి ఒక్కరికీ భజనలు నేర్పాలి, ప్రతి ఒక్కరినీ భజనల్లో భాగస్వాములను చేయాలి, మన ఆధ్యాత్మిక సంప్రదాయాలను రాబోయే తరాలకు అందించాలి అనే గొప్ప సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నాము.

ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

మన సంస్కృతి, సంప్రదాయాలు, భక్తి, ఆధ్యాత్మిక వైభవాన్ని కాపాడి రేపటి తరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. కాబట్టి ప్రతి ఒక్కరం చెడు వ్యసనాలకు, చెడు మార్గాలకు దూరంగా ఉంటూ ఇలాంటి మంచి కార్యక్రమాల్లో భాగస్వాములమవుదాం.

పాశ్చాత్య సంస్కృతికి దూరంగా ఉంటూ, మన భారతీయ సంస్కృతి, సనాతన సంప్రదాయాలు మరియు భక్తి మార్గాన్ని కాపాడుకుందాం. ప్రతి గ్రామంలోనూ భజన కార్యక్రమాలను నిర్వహిస్తూ భక్తి శబ్దాలతో మన ఆధ్యాత్మిక వైభవాన్ని చాటుదాం.

శ్రీ భక్త మార్కెండెయ భజన మండలి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పవిత్ర కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

# సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు భరోసా

**తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఇస్రాయిపల్లి గ్రామానికి చెందిన లిరాసులపల్లి స్వప్నకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ లిలిగోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.25,000ల చెక్కునులి ఈరోజు కల్వకుర్తిలో వారి కుటుంబ సభ్యుడు ముత్యాల నరేష్‌లికు అందజేశారు.

ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం వారికి ఎంతో కొంత భరోసాను కల్పిస్తుందని అన్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో లికల్వకుర్తి మాజీ మున్సిపల్ ఛైర్మన్ సత్యం, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ విజయ్ గౌడ్, కౌన్సిలర్ రామ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు బోజిరెడ్డి, సురేష్, నాయకులు మాధవ రెడ్డి, కరోనా ఖాదర్‌లి తదితరులు పాల్గొన్నారు.

# దేవత్‌పల్లిలో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



**జన సముద్రం న్యూస్ । దేవత్‌పల్లి । సెప్టెంబర్ 17**

దేవత్‌పల్లి: గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన అందించడం, సర్వజన హితం కోసం కృషి చేయడం ప్రజా ప్రభుత్వ అభిమతమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు, ఉపసర్పంచ్ జక్కుల సత్యనారాయణ, వార్డు సభ్యులు రేణుక (ఎల్లయ్య), గౌతమి (రాఘవాచారి), వెంకటయ్య, రమణయ్య, అలివేలు, ఫీల్డ్ ఆఫీసర్ ఈదయ్య,గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత పాల్గొన్నారు.

# ఆమనగల్లులో రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**



ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన రైతులకు స్ప్రింక్లర్లు పంపిణీ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి: కత్తి రవీందర్ రెడ్డి



**జన సముద్రం న్యూస్ నల్లగొండ। నాంపల్లి । సెప్టెంబర్ 17**

నాంపల్లి: తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కత్తి రవీందర్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.రాచరికపు పాలన నుంచి విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకుంటూ ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకమైన పాలన అందించడం ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం అభివృద్ధి సామాజిక న్యాయం పారదర్శక పాలనకు ప్రాధాన్యం ఇస్తూ తెలంగాణను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. రైతులు మహిళలు యువత పేదలు అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రజాపాలనకు ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ సర్వజన హితం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కత్తి రవీందర్ రెడ్డి అన్నారు.

# జైపూర్ లో చేయూత పెన్షన్ వెరిఫికేషన్ ప్రక్రియ పరిశీలన,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17:**



జైపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేయూత సామాజిక భద్రత పెన్షన్‌కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను గురువారం రోజున జైపూర్ ఎంపీడీఓ శ్రీపతి బాపు రావు, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా పెన్షన్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ, దరఖాస్తుదారుల వివరాల ధృవీకరణ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అర్హులైన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పెన్షన్ అందేలా వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ బి. శ్రీనివాస్, ఎంఈఓ గారు, జైపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. ఉదయ్ కుమార్, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

**నెల్లూరు, సెప్టెంబర్ 17, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు పార్లమెంటు పరిధిలోని మాదిగ సామాజిక వర్గ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, వారణాసిలో ప్రధాని నరేంద్ర మోదీ పుట్టినరోజు కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నప్పటికీ, మాదిగ సోదరులకు ఇచ్చిన మాటకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి ఈ కార్యక్రమానికి హాజరైనట్లు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం'లో ఎంపీ వేమిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ,ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకుందామని ఇచ్చిన మాట ప్రకారమే ఈ కార్యక్రమానికి హాజరైనట్లు వెల్లడించారు.




**తెలుగుదేశం పార్టీతోనే మాదిగల ప్రయాణం**

ఎన్టీఆర్ హయాం నుంచీ మాదిగ సామాజిక వర్గం తెలుగుదేశం పార్టీతోనే నిలబడిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే మాదిగ సామాజిక వర్గానికి నిజమైన మేలు జరిగిందని అన్నారు. మాదిగ వర్గానికి చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తే ఎవరూ చిన్నచూపు చూడకూడదని, వారికి ఆప్యాయంగా సాయం చేయాలని చంద్రబాబు తరచూ చెబుతుంటారని తెలిపారు. నెల్లూరు జిల్లాలో కూడా తెలుగుదేశం పార్టీకి మాదిగ సోదరుల సహకారం ఎంతో గొప్పదని పేర్కొన్నారు.

సమ్మేళనంలో పలువురు నాయకులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. సమస్యలకు సంబంధించిన వివరాలతో ఈ నెల 23వ తేదీ సాయంత్రం తనను కలిసి రిప్రజెంటేషన్ అందిస్తే, వాటిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నెల్లూరు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తో కలిసి ముగ్గురు ప్రజాప్రతినిధులం సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ మాదిగ సోదరులు ఇదే ఆదరాభిమానాలను కొనసాగిస్తూ కూటమి అభ్యర్థులను ఆశీర్వదించాలని వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు.

## దౌత్యవేత్తకు దీపంతో ఆశీర్వాదం..!

**•లాంగ్ లీవ్ మోది నినాదాలతో కూటమి శ్రేణులు ..!**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల , సెప్టెంబర్ 17;**



దేశం గౌరవించ తగిన గొప్ప దౌత్యవేత్త, దార్శనీకులు భారత ప్రధాని నరేంద్ర మోడీజీ సంపూర్ణ ఆయుష్షుతో జీవితకాలం జీవించాలని కూటమి శ్రేణులు నినదించాయి. గురువారం మాచర్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మోడీజీ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశీర్వదిస్తూ.. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు చిరు దీపాలను వెలిగించారు. 76 దీపాలను వెలిగించి .., మోడీ బలమైన నాయకత్వాన్ని కొనియాడుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, యేనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికఖార్జునరావు, రాజుబోయిన మధు యాదవ్, కాశీపతి, క్రాంతి కుమార్, యేచూరి సురేష్, గుమ్మడి నాసరయ్య, మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, టీడీపీ మహిళా నాయకురాలు పచ్చిపాల అనురాధ, మున్నా రాంబాబు యాదవ్, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కాల గ్రామంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం





**చింతపల్లి, సెప్టెంబర్ 17 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం వర్కాల గ్రామపంచాయతీ పరిధిలో జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొని పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ, గర్భధారణ నుంచి చిన్నారుల ఎదుగుదల వరకు సమతుల పోషకాహారం ఎంతో ముఖ్యమని తెలిపారు. రక్తహీనత నివారణ, తల్లిపాల ప్రాముఖ్యత, పరిశుభ్రత, పిల్లలకు సమయానికి పౌష్టికాహారం అందించడం వంటి అంశాలపై వివరించారు. ప్రతి కుటుంబం పోషకాహారానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా తల్లి--శిశు ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పుణ్యాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు శారద, వర్జమ్మ, ఆశా కార్యకర్తలు ఆశా, జ్యోతి పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## జ్ఞానసాయికి ప్రత్యేక పూజలు

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**



మండలంలోని అంగలూరు శ్రీ జ్ఞానసాయి మందిరంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. మందిర ప్రధాన నిర్వాహకులు యలమంచిలి నాగమోహన్, లక్ష్మీకుమారి దంపతుల ఆధ్వర్యంలో గురువారం వేకువజామున న ా ్వ వి ం ఎ ా రి క ి విశేషాభిషేకాలను వేద పండితులు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి, స్వామివారిని దర్శించుకుని తీర్థ, ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం దూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులను అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దుగ్గిరాల ఆంజనేయ ప్రసాద్, నాగవల్లి, తిపిర్నేని రాజా తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**•బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ**

**•మోదీ జన్మదినం సందర్భంగా:శివాలయంలో ప్రత్యేక పూజలు**

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 17 (జనసముద్రం)**



తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం ఆనాటి రజాకార్ల అరాచకాలు, ప్రజలపై జరిగిన అక్రమాలు, తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తుచేసుకున్నారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో జరిగిన పోలీస్ చర్య ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, హక్కులు, ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.తెలంగాణ విమోచన దినోత్సవం చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, యువతకు ఈ చారిత్రక విషయాలను వివరించాలని నాయకులు పిలుపునిచ్చారు.మోదీ జన్మదిన వేడుకలు అనంతరం భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు, కార్యకర్తలకు పండ్లను పంపిణీ చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశ అభివృద్ధి, ప్రజాసేవలో చేస్తున్న కృషిని గుర్తుచేసుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఎల్కతుర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు తదుపరి ఎల్కతుర్తి శివాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, దేశం మరింత అభివృద్ధి చెందాలని శివుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మహిళా మోర్చా నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో జిల్లా కార్యవర్గసభ్యులు కుడుతాడి చిరంజీవి, పల్లెపాటి మధుకర్. మండల ప్రధాన కార్యదర్శులు అల్లి కుమార్, చీదురాల వెంకటేష్, , ఉపాధ్యక్షులు అభిరు శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, కడారి ప్రసాద్, కానుకుంట్ల రమణాచారి, కార్యదర్శులు కోడం రమేష్, చిర శ్రీనివాస్, మాటూరి విద్యాసాగర్.హింగే దేవరావు.సీనియర్ నాయకులు కంచర్ల శంకరయ్య, మూషిక వెంకటేష్, ఆడెపు శ్రీవర్ధన్, నాంపల్లి అశోక్, సల్వాల కిరణ్, దండ దేవేందర్ రెడ్డి, ఎడ్ల రఘోతం రెడ్డి, ఠాకూర్ శామ్ సింగ్, నార్లగిరి వెంకటేష్.సుఖినే సుధాకర్, కొమ్మిడి లచ్చిరెడ్డి, మంతుర్తి సమ్మయ్య, పోలు భిక్షపతి,



ఉడుత సూర్యనారాయణ, మాజీ సర్పంచులు బూర్గుల రామారావు, భాస్కరరావు, కొమ్మిడి నిరంజన్ రెడ్డి,చల్ల రవీందర్ రెడ్డి.తక్కల్లపల్లి సంపత్ రావు, గణబోయిన నాగరాజు, పోలు నరేష్, చందా రామకృష్ణ, నార్లగిరి వెంకటేష్.గొర్రె ప్రవీణ్, సాతూరి ప్రభాకర్, చీరాల రంజిత్, ఎన్. మాధవరావు, మాచర్ల తిరుపతి, నారెడ్ల శంకర్, సతీష్, నగేష్, కిరణ్, నమ్మిండ్ల ప్రవీణ్, సందేలా మధు, వడ్లకొండ రమేష్, గూడెం నాగరాజు, వెల్దండి రాజేందర్, పోలు శివ, జేయందర్, గూడెల్లి శ్రీనివాస్. బొజ్జ కృష్ణం రాజు.మడిపల్లి కొమురయ్య.తదితరులు పాల్గొన్నారు.మహిళా మోర్చా నాయకులు,మమతా, స్వాతి, కడారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మొక్క నాటితేనే భవిష్యత్తు భద్రం: ఎమ్మెల్యే బాలునాయక్

**•పోలేపల్లి--రాంనగర్‌లో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ఎమ్మెల్యే బాలునాయక్ పిలుపు**





**చింతపల్లి, సెప్టెంబర్ 17 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని బాధ్యతగా సంరక్షించాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.చింతపల్లి మండలం పోలేపల్లి--రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని వనమైసమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పచ్చదనం పెంపొందితే వాతావరణ సమతుల్యత కాపాడబడుతుందని, చెట్లు కాలుష్యాన్ని తగ్గించి ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని తెలిపారు.మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెద్ద చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించాలని, ప్రతి గ్రామంలో ప్రజలు, యువత, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాటావత్ హరినాయక్, దొంతమోని యాదమ్మ, మాస భాస్కర్, దొంతినేని వెంకటేశ్వరరావు, సిద్దగోని కృష్ణ గౌడ్, కొప్పుల జంగయ్య, నేనావత్ జవహర్ లాల్, నేనావత్ వసంత్ నాయక్, ఉప్పు శ్రీశైలం, కేతావత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**



**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 17, 2026:**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి, సింగరేణి డిస్పెన్సరీని మండల తహసిల్దార్ సతీష్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ లతో కలిసి సందర్శించి ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, రోగులకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం నూతన ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు అనువైన స్థలం కోసం సింగరేణి సంస్థకు చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిది (సెప్టెంబర్ 17) జనసముద్రం**

బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియమితులయ్యారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రయాగ అరుణ్ కుమార్ సమక్షంలో వరుణ్ కుమార్‌కు ఈ నియామక బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా బీసీ యువత సమస్యలు, హక్కులు, సంక్షేమం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన జాతీయ నాయకత్వానికి కళ్యాంకర్ వరుణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యువజన విభాగం నాయకుడు భాస్కర్‌తో పాటు పలువురు రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై అవగాహన అవసరం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**





ఆరోగ్యంపై అవగాహన అవసరమని కౌతవరం పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ భవాని అన్నారు. గురువారం మండలంలోని ఉలవలపూడిలోని బంగారు కుటుంబాల వారికి ఆరోగ్య అవగాహన సమావేశాన్ని ఆమె నిర్వహించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో పీ4 ప్రాజెక్ట్‌లో భాగంగా బంగారు కుటుంబాల ఆరోగ్య అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి డాక్టర్ మాధవి విచ్చేసి కుటుంబ సభ్యులకు ఆరోగ్యానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. పోషకాహారం మరియు సమతుల్య ఆహారం తీసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేశారు. పిల్లలు, గర్భిణీలు మరియు బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కాలానుగుణంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. అనారోగ్య లక్షణాలు కనిపించినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. పరిశుభ్రమైన తాగునీరు, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి ఆరోగ్యకరమైన అలవాట్ల ప్రాముఖ్యతను వివరించారు. ఈ ఆరోగ్య అవగాహన సమావేశం ద్వారా బంగారు కుటుంబాలకు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించేలా ప్రోత్సహించడం జరిగింది. ఏఎన్ఎమ్ ప్రభావతి, ఆశా వర్కర్లు మౌనిక, ఇందిర, అంగన్‌వాడీ టీచర్ శారద, మాజీ సర్పంచ్ పామర్తి కన్య భాస్కరరావు, నీటి సంఘ అధ్యక్షుడు శ్రీరామమూర్తి, బంగారు మిత్ర దుర్గా భవాని హాజరయ్యారు.

# ::ఏడాదిలో శ్రీ కొండలమ్మ ఆలయాభివద్ధి అమోఘం...

**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**



ఏడాది కాలంలోనే ఆ దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ధర్మకర్తలు మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థాన అభివద్ధిని అమోఘంగా చేశారని ఆ ఆలయ ఈఓ ఆకుల కొండలరావు తెలిపారు. చైర్మన్ మోహన్ పాలకవర్గం ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం ఆలయాభివద్ధిపై ఆయన విలేకరులతో మాట్లాడారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సహాయ సహకారాలతో షాపింగ్ కాంప్లెక్స్ 2లో 14 షాపులతో , షాపింగ్ కాంప్లెక్స్ 3లో 8 షాపులతో నిర్మాణం నిర్మించినట్లు చైర్మన్ మోహన్ తెలిపారు. జల ప్రసాదానికి షెడ్డు దాతల సహాయ సహకారాలతో నిర్మాణాలు, తన సొంత సొమ్ముతో రావి చెట్టు చుట్టూ చపటా నిర్మాణం చేసినట్లు పేర్కొన్నారు. కాళ్లు, చేతులు శుభ్రపరచుకోవడానికి కుళాయిల ఏర్పాటు, రూ.కోటితో దేవస్థానం మరియు సిజిఎఫ్ నిధులతో కాలక్షేప మండపం నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్డబ్ల్యూఎస్ శాఖ వారిచే రూ.15లక్షలతో ఆడవారికి మరియు మగవారికి మరుగుదొడ్ల నిర్మాణం జరుగుతున్నాయని చెప్పారు. ప్రతి శుక్రవారం కూడా వందలాది మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాముచే ఆరంభించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు తూము రాజ్యలక్ష్మి, గుడ్లవల్లేటి వాణి, ముగం ఆంజనేయులు, కళ్లేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్ర రావు, వడ్లమూడి రవీంద్ర బాబు, పెద్దిబోయిన శ్యామల దేవి, నూతలపాటి లక్ష్మీ పావని, ఊస్తేల కోటేశ్వరమ్మ, వీర వెంకట నాగ లీలా శేఖర్, పెన్నేరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బార్ అవతారం ఎత్తిన విలేజ్ క్లినిక్

- **కాళీపట్నం వెస్ట్ లో 104 సేవలు పడకేశయా?**
- **కాళీపట్నం వెస్ట్‌లో గాడితప్పుతున్న గ్రామస్తులు ఆరోగ్యం**
- **వైద్య సేవలు అందించాల్సిన విలేజ్ క్లినిక్ పరిస్థితిపై ఆరోపణలు**

**మొగల్తూరు సెప్టెంబర్ 17 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**





మొగల్తూరు మండలం కాళీపట్నం వెస్ట్ గ్రామం లో గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన విలేజ్ క్లినిక్ ఇప్పుడు బార్ అవతారం ఎత్తిందనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రజల ఆరోగ్య అవసరాల కోసం వినియోగించాల్సిన క్లినిక్ ప్రాంగణంలో మద్యం కార్యకలాపాలు జరుగుతున్నాయంటూ స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వైద్య సేవలు అందాల్సిన చోటు మద్యం త్రాగడానికి అనువైన ప్రదేశం గా మారిందా లేదా వినియోగం జరుగుతున్నట్లయితే అది ప్రజలకు ఇబ్బందికర పరిస్థితిగా మారుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితి నేపథ్యంలో కాళీపట్నం గ్రామంలో 104 గ్రామ వైద్య సేవలు పడక వేశాయనే ఆరోపణలు వినిపిస్తునాయి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు వైద్యం కోసం వచ్చే ప్రాంతంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏది?**

విలేజ్ క్లినిక్ నిర్వహణ వినియోగంపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని స్థానికులు కోరుతున్నారు. క్లినిక్ ప్రాంగణాన్ని ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారా? మద్యం విక్రయాలు జరుగుతున్నాయా? మద్యం త్రాగడానికి కేంద్రం గా మారిందా అనే అంశాలపై సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు వెలుగులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజలకు ఉద్దేశించిన వైద్య సదుపాయాలు సక్రమంగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవడంతో పాటు, నిబంధనలకు విరుద్ధంగా ఏవైనా కార్యకలాపాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# క్షేత్రస్థాయిలో వీఆర్‌ఏలను మరచిన సర్కార్...



- **రెండు రోజులుగా సమ్మెబాటలో గ్రామ రెవిన్యూ సహాయకులు...**
- **పట్టించుకోని కూటమి ప్రభుత్వం....**
- **గుడివాడ డివిజన్‌లో పోరాట బాటలో 450మంది వీఆర్‌ఏలు**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**





రెవిన్యూ శాఖలో నీటిపన్ను వసూలు నుంచి ధవ పత్రాల ధవీకరణ వరకు క్షేత్రస్థాయిలో ముఖ్య భూమిక పోషించేది కేవలం గ్రామ రెవిన్యూ సహాయకులే. కాని వారిని వారి కోర్కెలను పట్టించుకోకుండా కూటమి ప్రభుత్వ పాలనలో పక్కన పెట్టేశారు. దీనితో ఆ వీఆర్‌ఏలు తమ కోర్కెల సాధనకై రెండు రోజులుగా సమ్మెబాట పట్టారు. కాని కూటమి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. గుడివాడ డివిజన్‌లో పోరాట బాటలో 450మంది వీఆర్‌ఏలు ఉన్నారు. తమ కోర్కెలను తీర్చాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నా...దున్నపోతు మీద వాన పడ్డట్లుగా ప్రభుత్వ పాలకులు మాత్రం పట్టించుకున్న పాపం లేదు.

డిమాండ్లు ఇవి...

-- తమ గౌరవ వేతనాన్ని రూ.10,500నుంచి రూ.21వేలకు పెంచాలి.

-- అర్హులైన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా జీఓ నెంబర్ 13, సీనియార్టీ ప్రకారం ఇంటర్ విద్యార్హతతో పదోన్నతులు కల్పించాలి.

-- వద్దాప్యంలో ఉన్న వీఆర్‌ఏల స్థానే వారి వారసులకు ఆ పదవుల్లో స్థానం కల్పించాలి.

-- వీఆర్‌ఏలకు పే స్కేల్ అమలు చేయాలి.

-- నామినీగా పని చేస్తున్న వీఆర్‌ఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

-- కారుణ్య నియామకాలు చేపట్టాలి.

మా సమస్యలు పట్టించుకోరా?

-- ఉడుముల రవికిరణ్, గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు

వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. మా రాష్ట్ర వీఆర్‌ఏల సంక్షేమ సంఘం పిలుపు మేరకు రెండు రోజులుగా ఈ సమ్మె బాటను పట్టాం. మా సమస్యలను తీర్చటంలో ప్రభుత్వం కావయాపన చేసే కొద్దీ ఉద్యమం తీవ్ర తరం చేస్తాం. క్షేత్ర స్థాయిలో సేవలు అందించే వీఆర్‌ఏలకు ఉద్యమించే పోరాట పటిమ కూడా ఉంది.

మావన్నీ న్యాయమైన కోర్కెలే...

-- వేముల చార్లిస్ ఫిన్నీ, వీఆర్‌ఏల సంఘ గుడ్లవల్లేరు మండల నాయకుడు

ప్రభుత్వాన్ని మా వీఆర్‌ఏలు కోరేవన్నీ న్యాయమైన కోర్కెలే. కాని పట్టించుకున్న పాపం లేకపోయింది. రెండు రోజులుగా సమ్మె చేస్తున్నా...పట్టించుకున్న నాధుడే కరువయ్యాడు. ఇప్పటికైనా తమ న్యాయమైన కోర్కెలపై ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయడానికి మా రాష్ట్ర నాయకత్వం సిద్ధంగా ఉంది.

# అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమజ్జనం

- **విశిష్ట అతిధిగా హాజరైన మాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్కయ్య బుట్టి**
- **నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎం. శివయ్య**
- **మాజీ అడిగొప్పల గ్రామ ఉప సర్పంచ్**

**జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా**



**ప్రతినిధి సెప్టెంబర్ 17**

మాచర్ల నియోజకవర్గ పరిధిలో గల దుర్గి మండలం అడిగొప్పల గ్రామంలో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో గురువారం నాడు గణేష్ నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువసేన సభ్యులు , అంబేద్కర్ వాదులు కలిసి నిర్వహించారు. ముందుగా ఆ గణేష్ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఆ గణేష్ విగ్రహానికి హారతులతో వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పెద్ద స్థాయిలో మహిళలు భారీగా పాల్గొని ఉత్సాహభరితంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోశయ్య, రవి, శౌరి, వెంకటనారాయణ తోపాటు తో పాటు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అత్యంత ఉత్సాహభరితంగా గణేష్ నిమజ్జన కార్యక్రమం అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో యువకులు ఎంతో ఘనంగా నిర్వహించారు.

## ఉద్యానవన శాఖ, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన మెగా ఆయిల్ ఫ్లాంటేషన్ కార్యక్రమం





పాల్గొన్న మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ అమ్మినేని జ్వాలా ప్రసాద్ మరియు అధికారులు నందిగామ మండల పరిధిలోని చందాపూరం గ్రామంలో గురువారం మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉద్యానవన శాఖ, పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి (ఇనూ) శ్రీ బాలాజీ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీ అమ్మినేని జ్వాలా ప్రసాద్ ,హార్టికల్చర్ ఆఫీసర్ (నూ)శ్రీ వరూధిని , పతంజలి కంపెనీ డీజీఎం శ్రీ వీరేంద్రనాథ్ చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులు సంప్రదాయ పంటల స్థానంలో దీర్ఘకాలికంగా అధిక లాభాలు అందించే ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపాలని, మండలంలో ఈ సాగును విస్తృతంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

అనంతరం పతంజలి కంపెనీ డీజీఎం వీరేంద్రనాథ్ చౌదరి రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ, ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు కంపెనీ తరఫున పూర్తి సాంకేతిక సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. తోటల యాజమాన్యానికి అవసరమైన డ్రిప్ పరికరాలు, ఇతర సామాగ్రిని సకాలంలో అందజేసి రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పతంజలి కంపెనీ మేనేజర్లు సత్య శరత్ , కంపెనీ ప్రతినిధులు, రైతు నాయకులు అప్పారావుతో పాటు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆశా దీపం అభియాన్‌లో ఘనంగా దీప ప్రజ్వలన

**ప్రధాని మోదీకి దీపాశీస్సులు అందించిన ఆలయ అర్చకులు**





**ఎల్కతుర్తి సెప్టెంబర్ 17(జనసముద్రం)**

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న లి'ఆశా దీపం అభియాన్'లిలో భాగంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ స్వామి ఆలయంలో గురువారం ప్రత్యేక దీప ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి పూజ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ పశుపతినాథ్ స్వామిని ప్రార్థించారు. దేశం శాంతి, సౌభాగ్యాలతో అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆశా దీపం అభియాన్‌లో భాగంగా వెలిగించిన దీపం ఆశకు, సానుకూలతకు, ప్రజా సంక్షేమానికి ప్రతీకగా నిలుస్తుందని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. సమాజంలో సేవా భావం, దేశభక్తి, ఐక్యతను పెంపొందించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వల్లభాపూర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేతా శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన, ఋషి, కడెం రమేష్, ఆడెపు శ్రీ వర్ధన్, లక్ష్మణరావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**నరసాపురం సెప్టెంబర్ 17**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

జిల్లా గాట్ వుమెన్ అండ్ ఫ్యామిలీ కోఆర్డినేటర్ మరియు సనార ఫౌండేషన్ ఛైర్మన్ లయన్ డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం. రాజవెల్లి రాధారమణ్ లయన్స్ కంటి ఆసుపత్రి వారు సనార ఫౌండేషన్ సౌజన్యంతో నరసాపురం శ్రీ గౌతమి కళాశాల సహకారంతో ఈ రోజు గౌతమి విద్యార్థినీ విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు సూచించారు. రెండు రోజుల వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ ఈ రోజున ప్రతి ఒక్కరు సెల్ ఫోన్లకు బానిసలవుతున్నారని, పరీక్షలు చేయించుకోవడంలో ఆలస్యం చేస్తున్నారని తద్వారా చూపు మందగిస్తుందని అందువలన ప్రతి ఒక్కరు రెండు రోజుల ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలన్నారు. మరో ముఖ్యఅతిధి



నరసాపురం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు , ఏ. ఎమ్. సి ఛైర్మెన్ జక్కం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కలిగి ఉండాలని సూచించారు. గౌతమి సంస్థల సెక్రటరీ ఒ కరస్పాండెంట్ చినిమిల్లి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కంటి చూపు చక్కగా ఉండాలంటే విటమిన్ ఎకి సంబంధించిన ఆహార పదార్థాలు , పండ్లు తీసుకోవాలని, పెద్దలు సర్వేంద్రియం నయనం ప్రధానం అన్నారని , విద్యార్థి దశనుండే కళ్ళకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డా. రాజ్యలక్ష్మి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పూర్వపు గవర్నర్ పాపారావు నాయుడు, నరసాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్.వి. సుబ్బారావు, కోశాధికారి వెంకటరత్నం, డా. రాజేంద్ర ప్రసాద్, చిప్పాడ మధు సూదన రావు, నరసాపురం ఫెమినా క్లబ్ అధ్యక్షురాలు పిప్పళ్ళ సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యం లక్ష్మి చైతన్య మహా అద్భుత అన్నదానం

- కానిపాక వినాయక స్వామి ఆశీస్సులతో
- దాతలు : పాణ్యం లక్ష్మీ చైతన్య,
- పాణ్యం చిన్నయ్య, పాణ్యం లక్ష్మి కళావతి దంపతులు

**రైల్వేకోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**

ఆంధ్ర ప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం రాళ్లచెరువు పల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లె గ్రామ వాస్తవ్యులు పాణ్యం చిన్నయ్య, పాణ్యం.లక్ష్మి కళావతి దంపతుల కుమారుడు పాణ్యం. లక్ష్మి చైతన్య, శ్రీ కాణిపాక వినాయక స్వామి ఆశీస్సులతో వీరి సొంత గ్రామంలో ఓబులవారిపల్లి మండలం రాళ్ల చెరువుపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లె గ్రామంలో భారీ వినాయక విగ్రహం ఏర్పాటు చేసి కూత వేటు దూరం లో ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం



శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు17/09/2026,న ఉదయం, మధ్యాహ్నం మరియు రాత్రి మూడు పూటలా అద్భుతమైన ప్రత్యేకమైన అన్నసంతర్పణ ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చి గొప్ప మానవత్వం చాటుకున్నారు

కాణిపాక వినాయక స్వామి ఆశీస్సులతో అన్న సంతర్పణ ఏర్పాటు చేసి అందరి ఆకలి తీర్చిన పాణ్యం చిన్నయ్య పాణ్యం లక్ష్మి కళావతి దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జీవనజ్యోతి ఆనంద నిలయ బృందం వారి తనయుడు పాణ్యం లక్ష్మీ చైతన్య వారికి ప్రత్యేక ఆశీర్వాదాలు అందించిన జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు

సేవా భావంతో, మానవత్వం మన అందరిదీ, మానవసేవే మాధవసేవ, అను నినాదాలు పైన అన్న సంతర్పణం జరిపించాలి అన్న సేవాభావం కలవారు క్రింది ఫోన్ నెంబర్లను ఒక వారం రోజుల ముందుగా సంప్రదించాలని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ మరియు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఢిల్లీ వారి శిక్షణ పూర్తి చేసుకున్న రఘురామయ్య ఒక ప్రత్యేక ప్రకటనలో తెలిపారు సంప్రదించవలసిన మొబైల్ నెంబర్ 9703105755,9030068619,8501005384,9440883354.

# మాచర్ల లో జరిగిన రామస్వామి నాయకర్ 147వ జయంతి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల పట్టణం, సెప్టెంబర్ 17;**

ప్రముఖ సంఘసంస్కర్త పెరియార్ రామస్వామి 147వ జయంతి మాచర్ల పట్టణం లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దళిత బహుజన భీమ్ సేన్ రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ... పెరియార్ రామస్వామి నాయకర్ ప్రముఖ సంఘ సంస్కర్త, సమాజంలో కుల వివక్షను అసమానతలకు వ్యతిరేకంగా1920లో ఆయన ఆత్మగౌర ఉద్యమాన్ని ప్రారంభించాడు. ద్రావిడ ఉద్యమం



వెనకబడిన వర్గాల కోసం, వారి హక్కుల కోసం, సామాజిక అసమానతలు తొలగించడానికి తన జీవితాన్ని త్యాగం చేశాడు. తమిళనాడు ప్రభుత్వం ఆయన జయంతిని ప్రతి సంవత్సరం సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఈయన నాస్తిక వాది, సంఘ సంస్కర్త, తమిళనాడు ఆత్మగౌరవ ఉద్యమం చేశాడు. 1994వ సంవత్సరంలో ఈయన కాశీ వెళ్ళినప్పుడు అక్కడ జరిగిన అవమానంతో నాస్తికుడిగా మారాడు. ఈయన జస్టిస్ పార్టీ ద్రావిడకలంగా నా సామాజిక ఉద్యమ సంస్థల స్థాపించాడు అని అన్నారు. కార్డ్స్ సంస్థ ఆర్ సి ఓ. పేరు పోగు ప్రసాద్, హరి, చంటి, అచ్చి నిరంజన్, పవన్, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి బీసీ గురుకుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం..!

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 17:**

వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నూతనంగా ప్రారంభించిన మహాత్మజ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల నందు 2026- 2027 విద్యా సంవత్సరానికి 5, 6,7,8 వ తరగతుల ప్రవేశాల కొరకు అర్హులైన బాలికలు దరఖాస్తు చేసుకోగలరని జిల్లా కన్వీనర్ పరమేశ్వరరావు, ప్రిన్సిపాల్ రమాదేవి ఒక ప్రకటనలో వెల్లడించారు. తెల్లరేషను కార్డు కలిగి, ఆధార్, ఇన్కమ్ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికెట్ తో జత పరుస్తూ, పూర్తి చిరునామాతో తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లతో, అప్లికేషన్ అందించాలని తెలిపారు.




పూర్తి వివరాలకు 9010723711 , 9014348654, 8317596367 సంప్రదించాలని కోరారు.

# మల్లారెడ్డిపల్లిలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు చింతపల్లి,

**సెప్టెంబర్ 17 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల సునీత






రఘుమారెడ్డి మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ నిజాం పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రక దినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం గ్రామసభ నిర్వహించి గ్రామ అభివృద్ధి, స్థానిక సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నల్ల రఘుమారెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, జీపీఓ భాస్కర్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కౌతవరంలో వినాయక నిమజ్జనోత్సవ ఉత్సవాలు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**



మండలంలోని కౌతవరం చిన దళితవాడలో చిరంజీవి క్రియేషన్స్ అధినేత చల్లపల్లి అమర్‌ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం వినాయక నిమజ్జనోత్సవాలను చేపట్టారు. కనక డప్పుల వాయిద్యాలు, బాణాసంచాతో స్వామివారిని గ్రామ ప్రధాన వీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో స్థానిక రామాలయ చైర్మన్ జగన్ తదితర ఉత్సవ కమిటీ వారు పాల్గొన్నారు. అలాగే గుడ్లవల్లేరు సంతరోడ్డులోని శ్రీ విఘ్నేశ్వరా యూత్ వారు వినాయక నవరాత్రుల పూజలను కొనసాగించారు.

# 7,500/ రూ.లు పలికిన యర్రబాలెం వినాయకుడి లడ్డు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 17;**

వినాయక చవితి పండుగ సందర్భంగా వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం నిమజ్జనం సందర్భంగా గురువారం లడ్డు వేలం వేయగా గ్రామానికి చెందిన పాటి బుజ్జోడు 7,500/- లకు వేలంలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య, మిరియాలు వెంకటేష్, ఉప్పుతోళ్ళ చిన్న యల్లమంద,




ఉప్పుతోళ్ళ నాగ శివ, నాగవాసు, అశోక్ పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే "ప్రజా పాలన" : తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి.

**జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 17.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏడిఏ తాతారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ,అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజాపాలన ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగ తహసిల్దార్ శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుతున్న సేవలు, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే ప్రజాపాలన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు



సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ సేవలను పారదర్శకంగా అందించాలని తెలిపారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ పాలనకు ప్రధాన లక్ష్యమని, నిజమైన లబ్ధిదారులను గుర్తించి సంక్షేమ పథకాలు చేరే విధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఆర్ ఐ శ్యామ్, జిపిఓ నాగయ్య , సర్వేయర్ నరేష్ అధికారులు, ప్రజాప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో పరిశుభ్రత పాటించాలి...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**

మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రతగా ఉంచేందుకు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ సూచించారు. గుడ్లవల్లేరు టూ అంగన్వాడీ కేంద్రంలో గురువారం సెక్టార్ వారీగా పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న తాజా వేడి భోజనం గురించి మెనూ పాటించాలని వివరించారు. పిల్లలకి మంచిగా పోషకాహారం అందించాలన్నారు. గర్భవతులు, బాలింతలు పౌష్టికహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు. బాలింతలు 3నుండి 6ఏళ్ల పిల్లలు



తీసుకోవలసిన పౌష్టికహారం గురించి పేర్కొన్నారు. మునగాకు పొడిని కూరల్లో వాడాలని ఇందులో విటమిన్ -- ఎ ఎక్కువగా ఉంటుందని అందరూ ఉపయోగించుకోవాలని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అబ్దుల్ నసీరున్నీసా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నరవకాటిపల్లిలో రూ.2.30 లక్షలు పలికిన వినాయకుడి లడ్డూ

**రూ.2.30 లక్షలకు దక్కించుకున్న టక్కోలి వెంకటసుబ్బారెడ్డి**

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 17:**

ఒంటిమిట్ట మండలం నరవకాటిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం ఉత్సాహంగా సాగింది. భక్తులు, గ్రామస్తులు పాల్గొన్న ఈ వేలంలో వినాయకుడి లడ్డూకు భారీ ధర పలికింది. చివరకు రూ. 2.30 లక్షలకు లడ్డూ వేలం ముగిసింది.

వైఎస్సార్‌సీపీ కన్వీనర్ టక్కోలి శివారెడ్డి అన్న టక్కోలి వెంకటసుబ్బారెడ్డి రూ. 2.30 లక్షలకు వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకోవడంతో ఆయనను పలువురు అభినందించారు.

ఈ సందర్భంగా టక్కోలి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ వినాయకుడి లడ్డూను వేలంలో దక్కించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వినాయకుడి ఆశీస్సులతో నరవకాటిపల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

గ్రామంలో భక్తిశ్రద్ధలతో వినాయక చవితి వేడుకలను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి



ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామ ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని మరింత పెంపొందిస్తాయని తెలిపారు. వినాయకుడి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని, గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకున్నారు.

# 24లోగా హౌసింగ్‌కు దరఖాస్తు చేసుకోండి...




**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**

గహ నిర్మాణం చేసుకోవాలనుకునే లబ్ధిదారులు ఈ నెల 24వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ గురువారం తెలిపారు. సొంత స్థలం లేదా ప్రభుత్వం కేటాయించిన స్థలం ఉండి గతంలో హౌసింగ్ స్కీమ్‌కు అప్లై చేయని వారు ప్రధానమంత్రి ఆవాస యోజన(పీఎమ్ఏవై) -- 2.0 స్కీం కింద రూ. 2.50లక్షల ఉచిత హౌసింగ్ లోన్ పొందేందుకు ప్రస్తుతం అప్లికేషన్ ప్రాసెస్ ఓపెన్‌లో ఉందన్నారు. అర్హులైన లబ్ధిదారులు తమ దగ్గరలోని స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా వార్డు ఎమినిటీస్ సెక్రటరీకి కలిసి తమ ఆధార్, ఇంటి పత్రాల వంటి జిరాక్స్ కాపీలను అందించి దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఇమ్రాన్ కోరారు.

# ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలి

**బీరప్పగుడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల భారీ ర్యాలీ**

**ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకకు వినతిపత్రం సమర్పణ**

**ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిపై జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి ఆరోపణలు**

**అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తానన్న కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, సెప్టెంబర్ 17:**

ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. బీరప్పగుడి నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) కార్యాలయానికి చేరుకున్న నాయకులు, ప్రజలు కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించారు. మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తీసుకురావాలని, ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించి ప్రజల ఆకాంక్షలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులను కోరారు.

మహేశ్వరం మండల గ్రామాల విలీనానికి డిమాండ్

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాలను అందులో విలీనం చేయాలనే డిమాండ్‌తో ఈ ర్యాలీ నిర్వహించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి తమ గ్రామాలను తీసుకురావడం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక వసతులు, ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు మెరుగుపడే అవకాశం ఉంటుందని నాయకులు, ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికే ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఒకే అభివృద్ధి పరిధిలోకి తీసుకురావాలని కోరారు. మహేశ్వరం మండలం హైదరాబాద్ నగరానికి సమీపంలో ఉండటంతో పాటు, భవిష్యత్తులో అభివృద్ధి చెందే ప్రాంతంగా గుర్తింపు పొందుతోందని నాయకులు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగితే ఈ ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. గ్రామాల విలీనంతో అభివృద్ధి కార్యక్రమాలను సమగ్రంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా మౌలిక వసతులు మెరుగుపడతాయని వివరించారు.

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ ఆరోపణలు

ఫ్యూచర్ సిటీ జేఏసీ చైర్మన్ వత్తుల రఘుపతి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిని అడ్డుకుంటున్నారంటూ స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులపై ఆరోపణలు చేశారు. ఫ్యూచర్ సిటీ వల్ల మహేశ్వరం ప్రాంతానికి కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. అభివృద్ధి ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతంలో మౌలిక వసతులు మెరుగుపడే అవకాశం ఉందని, యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. ఫ్యూచర్ సిటీ ఏర్పాటుతో మహేశ్వరం ప్రాంతంలో రహదారులు, రవాణా సౌకర్యాలు, విద్య, వైద్యం, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉందని రఘుపతి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రాంత ప్రజలకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నాయకులు, ప్రజలు అభివృద్ధికి సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాలపై రాజకీయ ఆరోపణలు కాకుండా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చర్చ జరగాలని ఆయన కోరారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించి స్థానికంగా నెలకొన్న పరిస్థితులను కూడా ఆయన ప్రస్తావించారు. అభివృద్ధి ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వల్ల ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉందని తెలిపారు. మహేశ్వరం మండలంలోని గ్రామాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సహకరించాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఒకప్పుడు ఫార్మాసిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేసిన ఆమె ఇప్పుడు అదే ఫార్మాసిటీ రావాలి , ఫ్యూచర్ సిటీ పోవాలని ప్రజలను మభ్య పెడుతున్నారని, ఆమె గత 20 సంవత్సరాలుగా ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మహేశ్వరం ప్రాంతన్ని హైదరాబాద్ కి దగ్గరగా ఉన్న అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని జేఏసీ ఛైర్మన్ రఘుపతి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వాళ్ళకి చిత్త శుద్ధి ఉంటే ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సహకరించాలని అన్నారు.

## స్థానిక సర్పంచ్‌లపై ఆరోపణలు

ఫ్యూచర్ సిటీని అడ్డుకుంటున్నారంటూ కొందరు స్థానిక సర్పంచ్‌లపై కూడా వివిధ రాజకీయ నాయకులు, ప్రజ సంఘాల నాయకులు కూడా ఆరోపణలు చేశారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని, అభివృద్ధి అవకాశాలను దూరం చేయకుండా చూడాలని కోరారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు వంటి అంశాలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనవని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ద్వారా మహేశ్వరం మండలంలోని గ్రామాలకు కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నప్పటికీ, ప్రజల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి గ్రామాలను విలీనం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు.

## అన్ని గ్రామాల విలీనానికి కృషి చేస్తా: కేఎల్ఆర్

మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఇటీవల తుక్కుగూడలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. మహేశ్వరం మండలంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలన్నదే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు అవకాశం కల్పించేలా సంబంధిత అధికారులతో చర్చలు జరిపి మహేశ్వరం మండలంలోని గ్రామాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్, విద్య, వైద్యం, రవాణా వంటి మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే గురువారం భారీ ర్యాలీ నిర్వహించి కమిషనర్ శశాంకకు వినతిపత్రం అందజేసినట్లు వివరించారు.

## బీరప్పగుడి నుంచి ఫ్యూచర్ సిటీ వరకు భారీ ర్యాలీ

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి మద్దతుగా నిర్వహించిన ర్యాలీ బీరప్పగుడి నుంచి ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం నాయకులు, ప్రజలు అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీలో మహేశ్వరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొని తమ డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఫ్యూచర్ సిటీ పరిధిలోకి అన్ని గ్రామాలను విలీనం చేయాలని, అభివృద్ధి కార్యక్రమాల్లో గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ప్రజలకు వివరించారు.

కమిషనర్ శశాంకకు వినతిపత్రం

ఎఫ్‌సీడీఏ కమిషనర్ శశాంకను కలిసి వినతిపత్రం సమర్పించిన కాంగ్రెస్ నాయకులు, ప్రజలు మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలను ఫ్యూచర్ సిటీలో విలీనం చేయాలని కోరారు.

ప్రజల కోరికను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన నాయకులు

ఫ్యూచర్ సిటీ అభివృద్ధి నేపథ్యంలో మహేశ్వరం మండలంలోని గ్రామాల విలీనానికి సంబంధించిన డిమాండ్‌ను అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశంగా నాయకులు తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి తమ మద్దతు ప్రకటించారు. ప్రజల సమస్యలు, గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అంశాలను వినతిపత్రం ద్వారా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామాలకు సమగ్ర అభివృద్ధి అవకాశాలు కల్పించాలని, ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక గ్రామాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామాల విలీనం, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ప్రజలతో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వట్టేలా మల్లేష్ యాదవ్, జేఏసీ ముఖ్య నాయకులు కర్నాటి మనోహర్, జగన్ రెడ్డి, ఐఎన్టీయూసి నియోజకవర్గ అధ్యక్షుడు నడికూడ శివ, శివగంగా దేవాలయ ఛైర్మన్ అల్లే కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు దేవేందర్ నాయక్, రాజు గొల్లురి, చెపంగి ప్రవీణ్, కార్యకర్తలు, ఫ్యూచర్ సిటీ జేఏసీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆధిపత్య పోరులో పురోహితుని మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

**బ్రాహ్మణ పురోహిత సంఘాల డిమాండ్**

**జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 17 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



నల్గొండ జిల్లా చింతలపాలెం గ్రామంలో గణపతి నవరాత్రుల సందర్భంగా, రవి, పున్నయ్య రెండు వర్గాలు ముందు మా మండపంలో పూజలు నిర్వహించాలి అంటూ రెండు వర్గాలు పురోహితునిపై ఒత్తిడి తెచ్చాయి.

ఈ వివాదంతో ఆందోళనకు గురైన పురోహితుడు దత్తు శర్మ పూజలు ఎక్కడ నిర్వహించా లో తెలియక తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సందర్భం లో గణేషుని కి పూజలు నిర్వహిస్తున్న దత్తు ప్రసాద్.శర్మ మృతి చెందారు. తమ ప్రాబల్యంతో పురోహితుని మృతికి కారకులైన రెండు వర్గాలపై చర్యలు తీసుకొని, పురోహితుని కుటుంబానికి 50 లక్షల రూపాయలు సహాయం అందించాలని గాయత్రీ బ్రాహ్మణ సేవా సంఘం, రాష్ట్ర అధ్యక్షులు భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులైన రామా వజ్జల. రవికుమార్ ప్రభుత్వానికివిజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా గ్రామ పెద్దలు తగు చర్యలు తీసుకోవాలని బ్రాహ్మణ సంఘాల ప్రముఖులు సూచించారు.

# ఘనంగా లక్కిరెడ్డిపల్లె టీడిపి మహిళా అధ్యక్షురాలు పూజా యాదవ్ జన్మదిన వేడుకలు

**ముఖ్య అతిదిగా యనమల మదన్మోహన్,**



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**

లక్కిరెడ్డిపల్లి నందు నూతనంగా ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ మహిళా అధ్యక్షురాలు సోడి పూజ యాదవ్ జన్మదిన వేడుకలు టీడీపీ అధ్యక్షుడు యనమల మదన్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు పూజా యాదవ్ పుట్టినరోజు సందర్భంగా టిడిపి నాయకులు కార్యకర్తలు బంధుమిత్రులు పాల్గొని పూజా యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు బాణాసంచా పేలుస్తూ బొకేలు అందిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు: ఈ కార్యక్రమంలో రామాపురం తెలుగుదేశం అధ్యక్షుడు సురేంద్ర నాథ్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎం డి షఫీ నాయక్, జడ్పిటిసి అంబాబత్తిన రెడ్డయ్య, మాజీ ఎంపీపీ తిమ్మిరెడ్డిగారి ఉమాపతి రెడ్డి, మండల క్లస్టర్ సుంకారపు జయరాం, డిసిసి బ్యాంక్ అధ్యక్షుడు దేవనాథరెడ్డి, వెంకటరామరాజు, కావాలి ఆంజనేయులు, గురుస్వామి రమణ, అనంతపురం గంగమ్మ చైర్మన్ సోడి వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ చైర్మన్ యనమల విశ్వనాథ్, మండల రామాంజనేయులు, కావలి కిరణ్, చింతకుంటపల్లి బాబు, నాగరాజు, టీచర్ రామచంద్ర, ఆదిమూలం రెడ్డి శేఖర్, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, ఆదిమూలం వాణి, వాటికల రమణ, గంట వెంకటకృష్ణ, బోనాల ధన, బాలే రెడ్డయ్య, బిజెపి కృష్ణయ్య, రమణ,, రాజు, తదితరులు పాల్గొన్నారు

# కుర్మేడు గ్రామంలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు





**చింతపల్లి, సెప్టెంబర్ 17 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండలం కుర్మేడు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ--లాలయ్య జాతీయ జెండాను ఆవిష్కరించి గ్రామ ప్రజలకు విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో స్వర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని అన్నారు. ఎన్నో ఏళ్ల నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా వాయువులను పీల్చిన మహత్తర ఘట్టమే విమోచన దినమని పేర్కొన్నారు. ప్రజల త్యాగాలు, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట ఫలితంగానే ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శైలేందర్ ,మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్ ,మాజీ సర్పంచ్ కుర్మేటి కృష్ణయ్య వార్డు మెంబర్లు నాదిరి పురుషోత్తం, తరుణ్ ,శ్రీకాంత్ ,ఫయాజ్ ,కుర్మేటి రామకృష్ణ, బుర్రి యాదయ్య గ్రామస్తులు పాల్గొన్నారు

# వేయి స్తంభాల దేవాలయంలో వైభవంగా ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాలు

**హనుమకొండ, సెప్టెంబర్ 17 (జనసముద్రం)**



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో జరుగుతున్న ఉత్తిష్ఠ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం నాలుగో రోజు పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. గురువారంఉదయం ప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో ఉత్తిష్ఠ గణపతికి నవరసాభిషేకం, జలనారికేళాభిషేకం, కాకతీయుల కాలంనాటి ప్రాచీన కోనేరు గంగాజలంతో తీర్థ బిందాభిషేకం నిర్వహించారు. గణపతి సూక్త, మూల మంత్ర పఠనాలతో ఉత్తరేణి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్తిష్ఠ గణపతిని ఢుండి గణపతిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. మృణ్మయ ఉత్సవ గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నంది వాహనంపై స్వామివారి వాహన సేవను నిర్వహించారు. మంగళ వాయిద్యాలు, డమరుక నాదాలు, శంఖనాదాల మధ్య మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని 'ఓం గం గణపతయే నమః' అంటూ త్రికూటాలయం చుట్టూ వాహన సేవలో పాల్గొన్నారు. ఢుండి గణపతి ఆరాధనతో విద్యార్థులకు విద్యాభ్యాసంలో ఎదురయ్యే ప్రతిబంధకాలు, ఆటంకాలు తొలగి బుద్ధి, జ్ఞాపకశక్తి, మనోధైర్యం కలుగుతాయని, గణపతి ఆరాధన సకల విజయాలకు శ్రేయోదాయకమని వేదపండితులు తెలిపారు. యాగశాలలో లోకకళ్యాణార్థం గణపతి, నవగ్రహ, పంచసూక్త మంత్రాలతో వివిధ హోమద్రవ్యాలు, మోదక ద్రవ్యాలతో గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈరోజు పూజా కార్యక్రమాలకు తమిళనాడుకు చెందిన ఆర్కాట్ విజయరాజ్--విజయలక్ష్మి దంపతుల సౌజన్యంతో పింగిలి నవీన్--స్వాతి దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు, బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సత్యమూర్తి--ఉమాదేవి దంపతుల సహకారంతో సుమారు 500 మంది భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించారు. నల్లగొండ, ఆదిలాబాద్ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు అన్నదానంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బొడిగే లక్ష్మీనారాయణ భాగవతార్ ఆధ్వర్యంలో హరికథా కాలక్షేపం నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరుల తనయుడైన మహాగణపతి వృత్తాంతాన్ని హరికథ రూపంలో వివరించారు. హరికథను భక్తులు ఆసక్తిగా ఆలకించి, చాలా రోజుల తర్వాత హరికథ వినడం ఎంతో ఆనందంగా ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆలయ వైదిక కార్యక్రమాలను అవధాని మణికంఠ శర్మ, పానుగంటి ప్రణవ్, కాశీ విశ్వనాథ లింగాచారి, శ్రవణ్ కుమార్ స్వామి, ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు నిర్వహించారు. ఆలయ ఈఓ డి.అనిల్ కుమార్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# భద్రకాళి అమ్మవారి హుండీ ఆదాయం రూ.72.30 లక్షలు

**హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా**

**హనుమకొండ సెప్టెంబర్ 17 (జనసముద్రం)**





వరంగల్ మహానగరంలోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానం హుండీలను గురువారం విప్పి లెక్కింపు చేపట్టగా రూ.72,30,387 ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత తెలిపారు. ఈ మొత్తాన్ని హనుమకొండ కెనరా బ్యాంకు శాఖలో జమ చేసినట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపులో విదేశీ కరెన్సీ కూడా లభించింది. ఇందులో 628 యూఎస్ఏ డాలర్లు, 5 కెనడా డాలర్లు, 110 యూఏఈ దిర్హమ్స్, 10 బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ పౌండ్లు, 60 బ్యాంక్ ఆఫ్ అరేబియా మానిటరీ అథారిటీ కరెన్సీ, 10 యూరోలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. హుండీలో లభించిన మిశ్రమ బంగారం, వెండిని తిరిగి హుండీలో వేయనున్నట్లు పేర్కొన్నారు. హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ వరంగల్ జిల్లా పరిశీలకులు ఎన్. కవిత, దేవాలయ ఈఓ, ఏసీ రామల సునీత, ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేష, శ్రీ లక్ష్మి శ్రీనివాస్, సేవా ట్రస్టుల ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 200 మంది సభ్యులతో పాటు దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్లానింగ్ బోర్డు చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు

తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి గురువారం ఉదయం శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు ఈఓ, ప్రధానార్చకులు ఘనస్వాగతం పలికారు. పూజల అనంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలను బహూకరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం ,సెప్టెంబర్ 18,2026

## నెల్లూరులో గుంటూరు సుభాని బిర్యానీ ఘుమఘుమలు





- మంత్రి నారాయణ చేతుల మీదుగా గ్రాండ్ ఓపెనింగ్
- నెల్లూరు చిల్డ్రన్స్ పార్క్ రోడ్డులో గుంటూరు సుభాని హోటల్ షురూ
- గ్రానైట్ నుండి హోటల్ సామ్రాజ్యం వైపు.. 200 మందికి ఉపాధినిస్తూ మంత్రి నారాయణ ప్రశంసలు పొందిన ప్రవీణ్

**నెల్లూరు, సెప్టెంబర్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరం చిల్డ్రన్స్ పార్క్ రోడ్డులోని వి.ఎస్. ఎంటర్ప్రైజెస్ గుంటూరు సుభాని హోటల్ను రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ గురువారం ఘనంగా ప్రారంభించి, నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ను ప్రత్యేకంగా అభినందించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చీమకుర్తిలో గ్రానైట్ వ్యాపారంతో ప్రస్థానం ప్రారంభించిన కావలి వాసి ప్రవీణ్ కుమార్, 2021లో చిలకలూరిపేట హైవేపై పిఎస్ 5 హోటల్తో ఆతిథ్య రంగంలోకి అడుగుపెట్టి, వైజాగ్లో గుంటూరు సుభాని ఫ్రాంచైజీతో అద్భుత విజయం సాధించారని కొనియాడారు. ఇప్పటికే దాదాపు 200 మందికి పైగా స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తుండటం ఎంతో అభినందనీయమని కొనియాడిన మంత్రి, ప్రవీణ్ సంస్థలు మరింత విస్తరించి రాష్ట్రవ్యాప్తంగా నూతన శాఖలు ఏర్పాటు చేయాలని ఆకాంక్షించారు. సొంత జిల్లాలో రాణించాలనే పట్టుదలతో నెల్లూరులో అడుగుపెట్టిన ఈ యువ పారిశ్రామికవేత్తకు జిల్లా ప్రజలు పూర్తి ఆదరణ, ప్రోత్సాహం అందించాలని పిలుపునిచ్చారు.

## వైసీపీ నాయకులు ఎన్ని విమర్శలు చేసినా బెదిరేది లేదు, పది రెట్లు ఎక్కువ పనిచేస్తా: మంత్రి నారాయణ

- నెల్లూరులో ఏ అభివృద్ధి పని చేసినా వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా కామెంట్లు చేస్తున్నారు: మంత్రి నారాయణ
- నన్ను డీమోరల్ చేయడం ఎవరి తరం కాదు..
- విమర్శలు చేయడం కాదు, చేతనైతే అభివృద్ధి చేసి చూపించండి
- నెల్లూరులో వక్ఫ్ బోర్డు స్థలంలో నిర్మిస్తున్న 'అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్' పనులను పరిశీలించిన మంత్రి నారాయణ
- నెల్లూరులో పేద పిల్లల కోసం 17 ప్రభుత్వ పాఠశాలలను ఇంటర్నేషనల్ స్థాయిలో ఆధునీకరిస్తున్నాం: మంత్రి నారాయణ
- జూన్ 12 నాటికి అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ అందుబాటులోకి వస్తుంది

**నెల్లూరు, సెప్టెంబర్ 17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
నెల్లూరు నగరంలో విపక్ష వైసీపీ నాయకులు తమపై ఎంతగా అనవసర విమర్శలు చేసినా, అభివృద్ధి పనులను అడ్డుకుంటూ తమను డీమోరల్ చేయడానికి ఎంత ప్రయత్నించినా భయపడేది లేదని, వారి విమర్శలకు పది రెట్లు ఎక్కువ పనిచేసి ప్రజలకు మరింత సేవ చేస్తామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



ఘాటుగా హెచ్చరించారు. నెల్లూరు పరమేశ్వర నగర్ లోని వక్ఫ్ బోర్డ్కు చెందిన 5.5 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ స్థాయి అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులపైకూడా వైసీపీ నాయకులు ఉద్దేశపూర్వకంగా విమర్శలు చేయడం శోచనీయమన్నారు. గతంలో తాము మోడల్గా అభివృద్ధి చేసిన విఆర్ హైస్కూల్ గురించి రాష్ట్రంలోనే కాకుండా అమెరికా, రష్యా, సింగపూర్ వంటి దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ ఎంతో గొప్పగా ప్రశంసించారని గుర్తుచేశారు. కానీ ఇక్కడి లోకల్ వైసీపీ నాయకులు మాత్రం ప్రతి విషయాన్నీరాజకీయం చేస్తూ కామెంట్లు చేస్తున్నారని, విపక్షాల విమర్శలను ఏమాత్రం పట్టించుకోకుండా, నగరంలోని పేద విద్యార్థులందరికీ అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్యను ఉచితంగా అందించడమే లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని వెల్లడించారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశయాలకు అనుగుణంగా నగరంలో గతంలో అనుకున్న 15 పాఠశాలలతో పాటు మరో 2 ప్రైమరీ స్కూళ్లను చేర్చి మొత్తం 17 ప్రభుత్వ పాఠశాలలను ఇంటర్నేషనల్ స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎంపీ సీఎం రమేష్ బ్రదర్స్ కంపెనీ సీఎస్ఆర్ సహాయంతో వేగంగా రూపుదిద్దుకుంటున్న ఈ అబ్దుల్ కలాం స్కూల్ను రాబోయే జూన్ 12న స్కూళ్లుపునఃప్రారంభమయ్యే నాటికి అందుబాటులోకి తెస్తామని, ఇందులో విద్యార్థుల కోసమే కాకుండా పాఠశాల వేళల తర్వాత స్థానిక ప్రజల వినియోగానికి ఉపయోగపడేలా అన్ని రకాల క్రీడా సౌకర్యాలతో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్తో పాటు ప్రత్యేకంగా స్విమ్మింగ్ పూల్ కూడా నిర్మాణం చేస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి,నాయకులు ఇంతియాజ్, మైనుద్దీన్, కాలేష,హాజీ,జమీర్ స్థానిక టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప్ సేవా అభియాన్లో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17:**
సంకల్ప్ సేవా అభియాన్లో భాగంగా ఒంటిమిట్ట ఆయుష్ విభాగం సహకారంతో ఒంటిమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. అవసరమైన వారికి ఆయుష్ సంబంధిత మందులను ఉచితంగా అందజేశారు.
అన్నమయ్య భాజపామాజీ జిల్లాఅధ్యక్షుడు సాయి లోకేష్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. చిన్న వయసులోనే ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా అనేక అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. సంకల్ప్ సేవా అభియాన్లో భాగంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఆయుష్ మందులు అందించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు, విద్యార్థులకు ఆరోగ్య సేవలు మరింత చేరువ కావడానికి ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని చెప్పారు.
ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లామాజీ బీజేపీ శాఖ అధ్యక్షుడు సాయి లోకేష్, బీజేపీ మండల శాఖ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, ఆయుష్ వైద్యాధికారి అరుణ జ్యోతి, ప్రధానోపాధ్యాయుడు రవీంద్ర కుమార్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, ఆరోగ్య విస్తరణాధికారి రాధాకృష్ణారెడ్డి, వెంకటసుబ్బమ్మ, నాగమణి, ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## ప్రతి సంవత్సరం 10వ తరగతి మొదటి వచ్చిన విద్యార్థికి బహుమతి

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి పండుబాబు సెప్టెంబర్ 17:**
ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం ముదినేపల్లి మండలం అల్లూరు గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ స్కూల్లో 10 క్లాస్ చదువుతున్న విద్యార్థిలకు మాజీ సర్పంచ్ గునిశెట్టి కృష్ణారావు 20,000/- రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేసి స్కూల్ ఫస్ట్ వస్తున్న వారికి వడ్డీ డబ్బులు ప్రతి సంవత్సరం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ శీలం వెంకట శ్యామల, హెచ్. యమ్ రామోజీ , కైకలూరు నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు దావు నాగరాజు, శీలం సురేష్ బాబు, స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గణేషుడి నిమజ్జనం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 17;**
మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో వినాయక చవితి పండుగ సందర్భంగా జనసేన పార్టీ వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహం ఏర్పాటు చేయటం జరిగింది. గురువారం నిమజ్జనం కార్యక్రమం లో భాగంగా గ్రామంలో లోని పుర వీధుల్లో బాణాసంచా కాలుస్తూ, ఢీజే ఆర్కెస్ట్రా పాటలతో నృత్యాలు చేస్తూ ఘనంగా ఊరేగించారు. అనంతరం అడిగొప్పల వద్ద గల సాగర్ కుడి కాలువలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ నిమజ్జనం కార్యక్రమంలో నాగవాసు, అశోక్ పలువురు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## కారంపూడి లో ఘనంగా జరిగిన వినాయకుడి ఉత్సవాలు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, సెప్టెంబర్ 17;**
శ్రీ కృష్ణదేవరాయ కాపు సంఘం ఆధ్వర్యంలో, కూటమి ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన శ్రీ వినాయక చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కోలాట కార్యక్రమాలు, భజన బృందాల ఆధ్యాత్మిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా నిర్వహించిన లక్కీ డిప్ కార్యక్రమంలో చీరలు, గ్రైండర్తో పాటు అనేక విలువైన బహుమతులను విజేతలకు అందజేశారు. భక్తుల సందడి, సాంస్కృతిక కార్యక్రమాలు, డీజే, టీన్మార్, ఆర్కెస్ట్రా ప్రదర్శనలతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. అనంతరం భక్తుల జై జైధ్వానాల మధ్య శ్రీ వినాయక స్వామి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిఉత్సవాలను విజయవంతంగా ముగించారు.
ఈ కార్యక్రమం భక్తి, సాంస్కృతిక సంప్రదాయాలు మరియు సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది.

## సృష్టి, శ్రమ, సాంకేతిక నైపుణ్యానికి విశ్వకర్మ జయంతి ప్రతీ క : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

**నెల్లూరు, సెప్టెంబర్ 17: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
సృష్టి, శ్రమ, సాంకేతిక నైపుణ్యానికి ప్రతీకగా దేవశిల్పి విశ్వకర్మను భావిస్తారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు.
గురువారం విశ్వకర్మ జయంతి సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్.ఆర్. శంకరన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.
**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,**
హిందూ పురాణాల ప్రకారం విశ్వకర్మను దైవిక వాస్తుశిల్పి, శిల్పి, ఇంజనీర్గా భావిస్తారని తెలిపారు. శిల్పకళ, వాస్తుశాస్త్రం, నిర్మాణ రంగం, యంత్ర నిర్మాణం, సాంకేతిక నైపుణ్యాలకు విశ్వకర్మ ఆద్యుడిగా పూజించబడుతున్నారని పేర్కొన్నారు. పురాణ గాథల ప్రకారం శ్రీకృష్ణుడు పరిపాలించిన ద్వారకా నగరం, పాండవుల ఇంద్రప్రస్థ రాజభవనం, లంకా నగరం వంటి అద్భుత నిర్మాణాలను విశ్వకర్మ నిర్మించినట్లు ప్రసిద్ధి చెందిందన్నారు. దేవతలకు అవసరమైన అనేక దివ్య ఆయుధాలు, రథాలు, ఇతరపరికరాలను కూడా ఆయన రూపొందించినట్లు పురాణాలు పేర్కొంటున్నాయని తెలిపారు.



పురాణ సంప్రదాయం ప్రకారం విశ్వకర్మకు సంబంధించిన పంచముఖాల నుంచి మను, మయ, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞ అనే ఐదుగురు శిల్పాచార్యులు ఉద్భవించినట్లు విశ్వసిస్తారని తెలిపారు. శిల్ప, వాస్తు, నిర్మాణ, సాంకేతిక విజ్ఞానాల అభివృద్ధిలో వీరి పాత్రను సంప్రదాయంగా గుర్తిస్తారని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని ముఖ్యంగా కర్మాగారాలు, పారిశ్రామిక సంస్థలు, వర్క్షాప్లు, నిర్మాణ రంగ సంస్థలు, ఇతర సాంకేతిక పని ప్రదేశాల్లో ప్రత్యేకంగా నిర్వహిస్తారని తెలిపారు. శిల్పులు, వడ్రంగులు, కమ్మరులు, మెకానిక్లు, వెల్డర్లు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, పారిశ్రామిక కార్మికులు తమ వృత్తికి సంబంధించిన పనిముట్లు, యంత్రాలు, పరికరాలను పూజించడం ఈ పర్వదినం ప్రత్యేకత అన్నారు.
తమ వృత్తిలో నైపుణ్యం, అభివృద్ధి, విజయాలు సాధించాలని, యంత్రాలు సజావుగా పనిచేయాలని, పని ప్రదేశాల్లో ప్రమాదాలు లేకుండా సురక్షితమైన వాతావరణం కలగాలని కార్మికులు విశ్వకర్మను ప్రార్థిస్తారని తెలిపారు. సమాజ అభివృద్ధిలో కార్మికులు, శిల్పులు, సాంకేతిక నిపుణుల శ్రమ ఎంతో కీలకమని, వారి కృషిని గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.
సృష్టి, శ్రమ, సాంకేతిక నైపుణ్యం, వృత్తి గౌరవానికి ప్రతీకగా విశ్వకర్మ జయంతి నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతి స్ఫూర్తితో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమాజ, దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో డిఆర్వో విజయ కుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- పెండింగ్లో ఉన్న 2024 సాధారణ ఎన్నికల హింసాత్మక ఘటనల కేసులను త్వరితగతిన పరిష్కరించాలి
- రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్

**నెల్లూరు, సెప్టెంబర్ 17: జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ అన్నారు.
గురువారం అమరావతి నుండి రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ ( సీఈవో ) అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం ప్రస్తుత పురోగతి, పెండింగ్లో ఉన్న పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు.



నెల్లూరు జిల్లా కలెక్టరేట్ లోని శంకరణ్ హాలు నుండి కలెక్టర్ హిమాన్షు శుక్లా, డిఆర్వో విజయకుమార్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ, ఎస్ ఐ ఆర్ కార్యక్రమానికి సంబంధించి పెండింగ్లో ఉన్న పనులను గుర్తించి, వాటిని వేగవంతం చేయాలని, నిర్దేశిత గడువులోగా అన్ని పనులను పూర్తి చేసేలా సంబంధిత అధికారులుప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి దశలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
అదేవిధంగా, 2024 సాధారణ ఎన్నికలకు సంబంధించిన పెండింగ్లో ఉన్న హింసాత్మక ఘటనల కేసులను త్వరితగతిన పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టి, కేసులను వీలైనంత త్వరగాపూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
అంతకు ముందు సర్ ( ఎస్ ఐ ఆర్ ) కార్యక్రమం, పెండింగ్లో ఉన్న హింసాత్మక ఘటనల కేసులు, పరిష్కారం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా వివరించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో పోలీస్ అధికారులు, ఎన్నికల విభాగానికి చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పసుపులేటి మల్లికార్జున, జయ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో అన్నదానం

- మాడా వీధిలో గణనాథునికి ప్రత్యేక పూజలు
- అంగరంగ వైభవంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 17:**
ఒంటిమిట్ట మండలంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలంలోని వివిధ వీధుల్లో ప్రతిష్ఠించిన గణనాథుల విగ్రహాల వద్ద ప్రతిరోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వినాయక మండపాలు, ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొనడంతో పండుగ శోభ సంతరించుకుంది. గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వాహకులు భక్తులకు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఒంటిమిట్టలోని మాడా వీధిలో కొలువుదీరిన గణనాథునికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. నిర్వాహకులు గణనాథునికి



పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విఘ్నేశ్వరునికి పుష్పాలు, పత్రాలు సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు తరలివచ్చారు. మాడా వీధిలో ప్రతిష్ఠించిన గణనాథుని సన్నిధిలో పసుపులేటి మల్లికార్జున, జయలక్ష్మమ్మ, విశ్వనాథ్ కుటుంబీకుల ఆధ్వర్యంలో గురువారం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ముందుగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వామివారి సన్నిధికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో వితరణ చేశారు. ఈ సందర్భంగా భక్తులకు భోజన వసతి కల్పించి, అన్నప్రసాదాన్ని అందించారు. భక్తులు వరుసగా కూర్చొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. కుటుంబీకుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మాడా వీధిలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గణనాథుని దర్శనం, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంతోభక్తులుఆనందోత్సాహాల్లోమునిగిపోయారు. మండలంలోని ఇతర ప్రాంతాల్లోనూ వినాయక ఉత్సవాలు ఉత్సాహభరితంగా కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో గణనాథుని పూజిస్తూ, స్వామివారి అనుగ్రహం పొందుతున్నారు.

# శ్రీ విశ్వకర్మ జయంత్యుత్సవాల్లో జూలకంటి..!




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17**
పట్టణంలోని షరాబు బజారులో గురువారం జరిగిన శ్రీ విశ్వకర్మ భగవానుడి జయంత్యుత్సవాల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు ఎమ్మెల్యేను ఘనంగా ముందుగా ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గతంలో విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలం ఇప్పటికే కేటాయించమని, త్వరలో నిర్మాణానికి అవసరమైన నిధులు కూడా సమకూర్చుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంభోజు వేణు, డాక్టర్ కేపీ చారి, బ్రమార చారి, శ్రీనివాస చారి, జిల్లెపల్లి కృష్ణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్కీరెడ్డిపల్లెలో ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు




**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**
గౌరవ భారత ప్రధాని దామోదర్ దాస్ నరేంద్ర మోడీ జీ గారి 77వ జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక లక్కిరెడ్డిపల్లి ఆర్ఎన్ఆర్ కాంప్లెక్స్ నందు ఘనంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది,
ఈ కార్యక్రమం సీనియర్ బిజెపి నాయకులు కృష్ణయ్య మరియు వెంకటరామరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ ప్రధాని అయినటువంటి నరేంద్ర మోడీ నిస్వార్థంగా దేశానికి చేస్తున్న సేవలను కొనియాడుచు ప్రతి ఒక్క భారత పౌరుడు మోడీని ఆదర్శంగా తీసుకోవాలని మోడీజీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ షఫీ నాయక్ ,బిజెపి నాయకులు కొండూరు పృధ్విరాజు, శశి, యనమల విశ్వనాథ (వి ఎహ్ పి ),బీసీ నాయకులు స్టూడియో విజయ భాస్కర్, మద్దుల రామచంద్రయ్య, టైలర్ బుజ్జి, రవి, రామకృష్ణ,కోనేటి శ్రీరాములు,ఎన్ వెంకట రమణ, బసయ్య, మల్లీ శివ,ఇంకా అనేకమంది కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదల ఆరోగ్యానికి జనరిక్ మంచి ఔషదం ..!
## -ఎమ్మెల్యే జూలకంటి




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17**
పేద ప్రజల ఆరోగ్యానికి జనరిక్ మంచి ఔషదమని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి చెప్పారు.
గురువారం స్థానిక ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ కేపీ చారి, మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, యెనుముల కేశవరెడ్డి, అభివృద్ధి కమిటి సభ్యులు మాచర్ల వాసు, దుర్గా, వైద్యులు శ్రీకాంత్,కొమెర దుర్గారావు, కొల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించతగ్గ వ్యక్తి ప్రధాని మోదీ..!
## -ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి




**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 17**
భారతదేశం గర్వించతగ్గ వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ అని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రశంసించారు. నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం పార్క్ సెంటర్ నందు కూటమి పార్టీల శ్రేణులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారీ కేక్ ను కట్ చేసి.., మోదీజీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో ఉన్న జై జవాన్.. జై కిషాన్ అనే నినాదానికి జై వైజ్ఞానిక్ అని జోడించి, ప్రపంచానికే విజ్ఞానం అందించే స్థాయికి భారత్ ను మోదీ నిలబెట్టారని చెప్పుకొచ్చారు. ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు అనేక సంస్కరణలు తీసుకొచ్చి.., పొరుగు దేశాలతో మిత్రుత్వాన్ని నడుపుతూ గొప్ప దౌత్యవేత్తగా తనదైన ముద్ర వేసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు నాయకులు కాశీపతి, క్రాంతికుమార్, యెనుముల కేశవరెడ్డి, రాజబోయిన మధు, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్,శాంతి, బొగ్గవరపు మస్తాన్ రావు, మారం వంశీకృష్ణ, నాగారాజు, శివ కోటయ్య నాయక్,యేచూరి సురేష్, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే మద్దిపాటి



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 17 ద్వారకాతిరుమల**
విశ్వకర్మ భగవానుడి జయంతి వేడుకలు ద్వారకాతిరుమలలో గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆళ్వార్ సదన్‌లో ఏర్పాటు చేసిన వేడుకల్లో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ సమాజ సభ్యులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అనంతరం విశ్వకర్మ సమాజ ప్రతినిధులు ఎమ్మెల్యేను దుశ్శాలువాతో సత్కరించి, తమ చేతులతో తయారుచేసిన రాధాకృష్ణుల విగ్రహాన్ని జ్ఞాపికగా అందజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి అడుగు పెడితే మహర్దశే!



**- ఫిదా అవుతున్న పేద మధ్యతరగతి విద్యార్థులు.**
**- థాంక్యూ నారాయణ సార్ అంటూ కృతజ్ఞతలు.**
**- కేపీసీ కళాశాలలో విద్యార్థులతో రెండు గంటల పాటు మంత్రి నారాయణ ముఖాముఖి.**
**- విద్యార్థుల కోరికలకు రెక్కలు.**
**- అక్కడికక్కడే సమస్యలకు పరిష్కారం.**

**నెల్లూరు:సెప్టెంబర్17, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**
మంత్రి నారాయణ అడుగు పెడితే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న నమ్మకం విద్యార్థుల్లో వ్యక్తమైంది. అడిగినవెంటనేఅక్కడికక్కడేపరిష్కరిచేయ టంతోవాళ్ల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. నెల్లూరు సిటీ స్టోన్‌హౌస్‌పేటలోని కేపీసీ కళాశాలలో నిర్వహించినయువతభవితకు భరోసా కార్యక్రమంలో మంత్రి నారాయణ పాల్గొని విద్యార్థులతో రెండు గంటల పాటు ముఖాముఖి నిర్వహించారు.
ఈ సందర్భంగా విద్యార్థుల నుంచి కళాశాలలోని సమస్యలు, మౌలిక వసతులపై మంత్రి నేరుగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కోరిన పలు సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడంతో పాటు, అవసరమైన మరిన్ని సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థుల భవిష్యత్తుకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**15 రోజుల్లో 40 కంప్యూటర్స్ తో ల్యాబ్**
కేపీసీ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యా సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంత్రి నారాయణ తెలిపారు. 15 రోజుల్లో 40 కంప్యూటర్లతో ల్యాబ్,14 డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి, డైనింగ్ హాల్‌ను కూడా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.
ఎన్టీఆర్ సుజల ద్వారా విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తామని, క్రీడల కోసం నెలరోజుల్లో స్పోర్ట్స్ కోర్టులు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. తరగతి గదులు, టాయిలెట్లను ఆధునీకరిస్తామని తెలిపారు.

**850 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు**
కేపీసీ, వీఆర్సీ కళాశాలల్లో ఇంటర్ చదువుతున్న సుమారు 850 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. పేద విద్యార్థుల విద్యకు అండగా ఉండాలనే ఉద్దేశంతో తన వంతు సహాయం చేస్తున్నానని తెలిపారు.పేద పిల్లలకు అండగా ఉండటానికి తాను చేయాల్సిందంతా చేస్తున్నానని . తన సన్నిహితుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు.కార్పొరేషన్ పరిధిలోని 23 ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

**విద్యార్థుల సమస్యలపై సమీక్ష**
అనంతరం కళాశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలపై ఆరా తీశారు. సమస్యలను దశలవారీగా పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు.
విద్యార్థుల సమస్యలను ఓపికగా విని, అడిగిన వెంటనే సదుపాయాల కల్పనకు హామీలు ఇవ్వడంతో మంత్రి నారాయణ ఔదార్యంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. థాంక్యూ నారాయణ సార్ అంటూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# జాండ్రపల్లెలో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు
## ఐక్యతకు ప్రతీకగా నిలిచిన గణపయ్య వేడుకలు

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**
జాండ్రపల్లెలో వినాయక చవితి ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధలు, గ్రామ ఐక్యత, క్రమశిక్షణ, అపూర్వమైన ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగాయి. గ్రామంలోని ప్రతి కుటుంబం, యువత, పెద్దలు, చిన్నారులు ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొని అన్నదానం, లడ్డు వేలంపాట, నృత్యాలు, పటాకుల సందడితో వేడుకలను వైభవంగా నిర్వహించారు. చిన్నాపెద్దా అనే తేడా లేకుండా ఒక్కటై నిలిచిన జాండ్రపల్లె ప్రజల ఐక్యత ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, గ్రామ చరిత్రలో ఒక గుర్తుండిపోయే ఘట్టంగా నిలిచింది.
44,050కు గణపయ్య లడ్డు వేలం
ఉత్సాహంగా పాల్గొన్న గ్రామస్థులు ఘనంగా ముగిసిన వేడుకలువినాయక స్వామివారి లడ్డు వేలంపాటలో 44,050కు మచ్చా పెద్ద అంకన్న




కుటుంబం లడ్డూను దక్కించుకుంది. వినాయక స్వామివారి ప్రసాదాన్ని దక్కించుకోవడం తమ కుటుంబానికి ఎంతో ఆనందంగా, అదృష్టంగా భావిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
ఉత్సవాల విజయవంతానికి విశేషంగా కృషి చేసిన శ్రీ దేవరశెట్టి స్వరూప్ తేజ, శ్రీ జూలపల్లె బాబ్జాన్, శ్రీ ఎలుగోటి మధులను గ్రామస్థులు అభినందించారు. కమిటీ సమన్వయం, గ్రామస్థుల సంపూర్ణ సహకారం, భక్తుల ఐక్యతతో ఉత్సవాలు విజయవంతంగా ముగిశాయి. “మా ఊరు మా ఐక్యత మా గణపయ్య” అనే స్ఫూర్తితో సాగిన ఈ వేడుకలు జాండ్రపల్లె ప్రజల ఐకమత్యానికి అద్దం పట్టాయి. నిమర్జన కార్యక్రమంలో గ్రామస్తులు, పిల్లలు పెద్దలు ముఖ్యంగా యువత విరివిగా పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని జయప్రదం చేశారు

# డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా జరిగాయి

**- మెరిట్‌తో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు ప్రభుత్వం అండగా ఉంటుంది...మంత్రి మండిపల్లి**
**- డీఎస్సీలో 16వ ర్యాంకు సాధించి రాయచోటికి చెందిన మసగాని భావితకు మంత్రి భరోసా**




**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**
మెగా డీఎస్సీ నియామకాలు పూర్తిగా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరిగాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిలి అన్నారు. కష్టపడి చదివి మెరిట్ ఆధారంగా ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కష్టాన్ని అవమానించేలా ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను నమ్మవద్దని సూచించారు.
రాయచోటికి చెందిన మసగాని భావిత, తల్లిదండ్రులు ఎం. జయసింహ, ఎం. సుహాసిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిసి అభినందించారులి. మెగా డీఎస్సీలో 16వ ర్యాంకు సాధించి యమ్ పి పి ఎస్ రామనాధపురంలో ఎస్‌జీటీగా ఉద్యోగం పొందారు. ఏళ్ల తరబడి కష్టపడి చదివి మెరిట్‌తో ఉద్యోగం సాధించిన అభ్యర్థుల ప్రతిభను రాజకీయ విమర్శలతో ప్రశ్నించడం సరికాదన్నారు.
అభ్యర్థి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసి తనకు ఉద్యోగం లభించిన తీరుపై వివరించగా, ప్రభుత్వం చేపట్టిన నియామక ప్రక్రియలో అర్హత, మెరిట్‌కు ప్రాధాన్యత ఇచ్చామని మంత్రి తెలిపారు. మెరిట్‌తో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నియామక ప్రక్రియపై అనవసర అపోహలు సృష్టించే ప్రతిపక్షాల విమర్శలకు అభ్యర్థులు అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం వారికి పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సమష్టిగా పనిచేసి కూటమి విజయానికి కృషి చేయాలి: మంత్రి మండిపల్లి

**రాయచోటి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 17**
రాయచోటి: మున్సిపల్ ఎన్నికల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటి ఎస్.ఎన్.
కాలనీలోనిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా లిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లి మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని, వార్డుల వారీగా ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.
నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ఐక్యంగా పనిచేస్తే కూటమి విజయానికి మరింత బలం చేకూరుతుందని తెలిపారు.
రిజర్వేషన్ల ప్రకారం ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పించడంతో పాటు, పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు, కార్యకర్తలకు పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. పదవులు, అవకాశాల విషయంలో కార్యకర్తలు




ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు.
వైసీపీ నేత గడికోట శ్రీకాంత్ రెడ్డిపై మంత్రి మండిపల్లి తీవ్రస్థాయిలో స్పందిస్తూ.. ప్రజాక్షేత్రంలో గెలవలేమనే ఆలోచనతోనేఎన్నికలనుబహిష్కరించాలనిఆలోచనలతో , కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి మాయమాటలు, రాజకీయ ప్రచారాలకు కూటమి నాయకులు, కార్యకర్తలు ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రజల నమ్మకంతో, కార్యకర్తల బలంతో ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కొని కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.
ప్రతి వార్డులో పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవాలని, కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని మంత్రి సూచించారు. ఎన్నికల సమయంలో వచ్చే ఎలాంటి ప్రలోభాలు, మాయమాటలకు లొంగకుండా పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.
రాయచోటి మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలనిలి, ప్రతి కార్యకర్తను ఎన్నికల సైనికుడిగా భావించి క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని లిమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు సమష్టిగా పనిచేసి మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని పార్టీ శ్రేణులు తెలిపారు.

# గంగమ్మ ఒడిలోకి చేరిన గణనాథులు.

## -భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసిన వినాయక చవితి వేడుకలు.. మేళతాళాలతో గణనాథుడికి ఘన వీడ్కోలు.

**కుందుర్పి, సెప్టెంబర్ 17, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పి ఫాదర్ ఫెర్రర్ ఆలయం వద్ద ప్రతిష్టించిన వినాయక చవితి వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిశాయి. గత కొద్ది రోజులుగా ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక సందడి నెలకొనగా.. చివరి రోజు గణనాథుడి నిమజ్జనంతో ఉత్సవాలకు ఘన ముగింపు పలికారు.
వినాయక మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గణనాథుడికి పుష్పాలంకరణలు, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం గణపతి విగ్రహాలను మేళతాళాలు, భక్తుల నినాదాల మధ్య నిమజ్జనానికి తరలించారు. చిన్నారులు, యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.
'గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావయ్యా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో నిమజ్జన ప్రాంతం మార్మోగింది.
భక్తుల ఉత్సాహంతో నిమజ్జన కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.
వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, పోలీసులు తగిన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా పూర్తవడంతో నిర్వాహకులు, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు.
భక్తుల విశ్వాసం, ఆధ్యాత్మికత, సామూహిక ఐక్యతకు ప్రతీకగా సాగిన వినాయక చవితి వేడుకలు గణనాథుడిని గంగమ్మ ఒడిలోకి చేర్చడంతో ముగిశాయి.



# గంజాయి వద్దు కలం ముద్దు ఆత్మహత్యలు వద్దు చదువు ముద్దు

## ప్రగతిశీల శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

**నరసాపురం సెప్టెంబర్ 17**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**
నరసాపురంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణంలో విద్యార్థులతో కలిసి గంజాయి,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యపై దృష్టి సారించాలని, విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా సమస్యలను ఎదుర్కొంటూ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిస్తూ ప్రగతిశీల విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నరసాపురంలో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు, సైకాలజిస్ట్ డాక్టర్ ప్రసాద్ బాబు, పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.సుమారు 500 మంది విద్యార్థులు




ర్యాలీలో పాల్గొని "గంజాయి వద్దుకలం ముద్దు", "ఆత్మహత్యలు వద్దుచదువు ముద్దు" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, మంజుల నరేంద్ర, టిడిపి ఇన్చార్జ్ పొత్తూరి రామారాజు, హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి బన్ను మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తును మాదకద్రవ్యాలు నాశనం చేస్తున్నాయని, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు విద్యాసంస్థలు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఒత్తిళ్లకు లోనుకాకుండా తమ సమస్యలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు నమ్మకమైన వ్యక్తులతో పంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షితమైన విద్యా వాతావరణం, మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ర్యాలీలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో నరసాపురంలో విద్యార్థి ఉద్యమ వాతావరణం నెలకొంది ఏరియా గవర్నమెంట్ హాస్పిటల్ డ్రగ్ డి అడిషన్ సెంటర్ నుండి కౌన్సిలర్ దివ్య. ఐసీటీసీ కౌన్సిలర్ జెసు ప్రసాద్, ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు, నరసాపురం నియోజకవర్గం కార్యదర్శి ఏలూరి బన్ను, ప్రేమ్ కుమార్, అశోక్, షణ్ముఖ, సోము, పవన్ నాయుడు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ఎలాంటి అలసత్వం ఉండకూడదు

## సిపిడబ్ల్యు పథకం అమలుపై అధికారులతో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ సమీక్ష

**నరసాపురం సెప్టెంబర్ 17**
**జనసముద్రం ప్రతినిధి ధనంజయ్**
నరసాపురం నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీటిని నిరంతరాయంగా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. గురువారం నరసాపురం ఎంపీడీవో కార్యాలయంలో సి పి డబ్ల్యూ పథకం అమలు, తాగునీటి సరఫరా పరిస్థితులపై సంబంధిత అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ గ్రామాలు, పంచాయతీలలో తాగునీటి సరఫరా, నీటి వనరులు, పైపులైన్ల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం ఏర్పడకుండా పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, సిపిడబ్ల్యు పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో గుర్తించి, వాటిని వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అలాగే ప్రతి పంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ మంచినీటి పారుదల శాఖ





అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచినీరు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ స్పష్టం చేశారు. పంచాయతీల పరిధిలో అనధికారికంగా ఏర్పాటు చేసిన కుళాయి కనెక్షన్లను గుర్తించి తొలగించాలని, వాటి కారణంగా నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి సరఫరా వ్యవస్థలో ఎక్కడైనా లోపాలు తలెత్తిన వెంటనే వాటిని గుర్తించి పరిష్కరించాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ప్రజలకు తాగునీరు అందించే విషయంలో ఎటువంటి అలసత్వం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే సంబంధిత అధికారులపై బాధ్యత నిర్ధారించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోలను లను ఆదేశించారు. ప్రతి గ్రామం, ప్రతి పంచాయతీలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను పరిశీలించాలని, సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించే విధంగా 24 గంటల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణ మంచినీటి పారుదల శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొని తమ పరిధిలోని తాగునీటి సమస్యలు, చేపడుతున్న పనులు, అవసరమైన చర్యలను ఎమ్మెల్యేకు వివరించారు.

# మీ భూమి మీ హక్కు పాస్ పుస్తకాలు పంపిణీ

## ఎమ్మెల్యే చిర్రితో జనసేన నాయకులు రాయి సుబ్బారావు మేకల మంగరాజు

**జీలుగుమిల్లి, జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతి నిది సెప్టెంబర్ 17 ;**
రైతుల భూములకు సంబంధించిన హక్కులు వివరాలు భద్రంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.
గురువారం తాటి యాకులగూడెం గ్రామంలో మీ భూమి మీ హక్కు రాజముద్రత ముద్రించిన పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా రైతులకు రెవెన్యూ శాఖ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో





తహసిల్దారు జి వెంకటేశ్వరరావు, డిటి పెద్దిరాజు, విఆర్ఓ పాషా, కూటమి నాయకులు బండారు అనిల్ కుమార్, పదం వెంకటకృష్ణ , కుంజ రమేష్, మేకల మంగరాజు, రాయి సుబ్బారావు, గంధం వెంకటేశ్వరరావు, వనమా రాంబాబు ,చప్పిడి హరికృష్ణ, మామిళ్ల బలరాం, 9 ఏళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మోదీ సేవలు అభినందనీయం : ఎమ్మెల్యే మద్దిపాటి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 17 ద్వారకా తిరుమల**
ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సేవలు అభినందనీయమని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ద్వారకాతిరుమలలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా ప్రధాని మోదీ అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన అందిస్తున్న నాయకత్వం ప్రశంసనీయమన్నారు. ప్రధానికి సంపూర్ణ ఆయురారోగ్యాలు చేకూరాలని, దేశానికి మరింత సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# పేదల సేవకు ఉచిత అంబులెన్స్



**జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా సెప్టెంబర్ 17 ద్వారకాతిరుమల**
పేద ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత అంబులెన్స్ సేవలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం ప్రారంభించారు.మండలంలోని తిరుమలంపాలెం గ్రామంలో సొసైటీ ఛైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, ఆయన సోదరుడు మాసిరెడ్డి గాంధీ సంయుక్తంగా తమ తండ్రి మాసిరెడ్డి రామచంద్రరావు జ్ఞాపకార్థం ఈ సేవను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి కుటుంబాలకు అత్యవసర సమయంలో అంబులెన్స్ సేవలు ఎంతో అవసరమని, ఉచితంగా అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రజా సేవను లక్ష్యంగా తండ్రి జ్ఞాపకార్థం సేవలు ఏర్పాటు చేసిన హరిబాబు, గాంధీలను అభినందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మాసిరెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కొయ్యూరులో 1/70 చట్టం ఉల్లంఘనలపై ఆర్టీఐ అస్త్రం

## గిరిజనేతరుల కట్టడాలు, వ్యాపార సముదాయాలపై వివరాలు కోరిన తిరుపతి

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 17**
అల్లూరి జిల్లా కొయ్యూరు మండల కేంద్రంలో 1/70 చట్టానికి సంబంధించి గిరిజనేతరుల భూములు, కట్టడాలు, వ్యాపార సముదాయాల వివరాలు ఇవ్వాలని కోరుతూ భూధరాళ్ల పంచాయతీ గరిమండ గ్రామానికి చెందిన కోర్ర తిరుపతిరావు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)కింద దరఖాస్తు చేశారు. కొయ్యూరు ఎంపీడీవో కార్యాలయంలోని పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ (పీఐఓ)కు ఈ దరఖాస్తును సమర్పించారు.ఏజెన్సీ ప్రాంతాల్లో అమల్లో ఉన్న ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ రెగ్యులేషన్ (ఎల్‌టీఆర్) 1/70 చట్టం ప్రకారం గిరిజన భూముల బదలాయింపులు, వినియోగంపై నిబంధనలు ఉన్నాయని తిరుపతి రావు తన దరఖాస్తులో పేర్కొన్నారు. కొయ్యూరు ప్రధాన బజార్ మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న గిరిజనేతరుల వ్యాపార దుకాణాలు, హోటళ్లు, శాశ్వత నివాసాలు, ఇతర కట్టడాలకు సంబంధించిన అధికారిక రికార్డుల వివరాలు, ధ్రువీకృత ప్రతులు అందించాలని కోరారు.అలాగే ఆయా కట్టడాలు, ఆస్తులకు సంబంధించిన అనుమతులు, రికార్డులు, చట్టబద్ధతకు సంబంధించిన వివరాలను అందించాలని ఆయన కోరారు. గిరిజనుల భూ హక్కుల పరిరక్షణతో పాటు ప్రజారోగ్యం, రహదారి భద్రతకు సంబంధించిన అంశాలపై స్పష్టత కోసం ఈ సమాచారాన్ని కోరుతున్నట్లు తిరుపతి రావు తెలిపారు.



# వరి సాగులో సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు




**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 17**
వరి సాగులో చీడపీడల నివారణకు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు సమగ్ర సస్యరక్షణ (ఐపీఎం) పద్ధతులను పాటించాలని వ్యవసాయ అధికారి పి. శివరామ ప్రసాద్ సూచించారు. సింగవరం గ్రామంలో ఆరో వారంలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పొలాలను ప్రతిరోజూ పరిశీలిస్తూ, ఆర్థిక నష్ట పరిమితి దాటినప్పుడు మాత్రమే రసాయన పురుగుమందులు వినియోగించాలని తెలిపారు. అధిక నత్రజని ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, ఎకరాకు 45 లింగాకర్షక బుట్టలు లేదా కాంతి దీపాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మిత్రపురుగులను సంరక్షించాలని, మందులను మార్చి మార్చి ఉపయోగించాలని తెలిపారు. కార్యక్రమంలో వీఏఏ కళ్యాణి, రైతులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ పెన్షన్ భరోసాలో గిరిజన ఒంటరి మహిళలకు అన్యాయం

## ఒంటరి మహిళల పెన్షన్ వయోపరిమితిని 35 ఏళ్లకు తగ్గించాలి

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 17**
ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్‌టీఆర్ పెన్షన్ భరోసా పథకంలో గిరిజన ఒంటరి మహిళలకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందని పీసా మాజీ మండల ప్రధాన కార్యదర్శి గోకిరి చిన్నారావు, పీసా మాజీ మండల ఉపాధ్యక్షులు కాకర స్వామినాయుడు ఆరోపించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 35 ఏళ్లు పైబడిన ఒంటరి మహిళలకు పెన్షన్ అందించిందని, అయితే ప్రస్తుత ప్రభుత్వం ఒంటరి మహిళల పెన్షన్ వయోపరిమితిని 50 ఏళ్లకు పరిమితం చేయడంతో ఏజెన్సీ ప్రాంతంలోని అనేక మంది గిరిజన ఒంటరి మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ప్రభుత్వ నిబంధనలపై పూర్తిస్థాయి అవగాహన లేక పలువురు గిరిజన మహిళలు పెన్షన్ కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గిరిజనులకు 50 ఏళ్లకే పెన్షన్ అందించే అవకాశం ఉన్నప్పుడు, ఒంటరి మహిళలకు ప్రత్యేకంగా సర్టిఫికెట్ జారీ చేయడం వల్ల ప్రయోజనం ఏమిటని వారు ప్రశ్నించారు.
గిరిజన ఒంటరి మహిళల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిబంధనపై పునరాలోచన చేయాలని, గతంలో మాదిరిగా 35 ఏళ్లు పైబడిన ఒంటరి మహిళలకు పెన్షన్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని గోకిరి చిన్నారావు, కాకర స్వామినాయుడు ప్రభుత్వాన్ని కోరారు.









Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram

# ఏఎస్ఐ నుంచి ఎస్సైగా పదోన్నతి పొందిన ప్రకాశరావు






**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**

గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్-2 ఎస్సైగా బాధ్యతలు స్వీకరణ ఇటీవల ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రకాశరావు ఎస్సైగా పదోన్నతి పొందారు. పదోన్నతి అనంతరం కృష్ణాజిల్లా ఎస్పీ కార్యాలయం నుంచి గుడివాడ రూరల్ పోలీస్ స్టేషన్-2 ఎస్సైగా నియమితులై, బుధవారం విధుల్లో చేరారు.

ఈ సందర్భంగా ఎస్సై ప్రకాశరావుకు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# పిఎం భారతీయ జన ఔషధి కేంద్రాన్ని సందర్శించిన పంగులూరి



**జనసముద్రంన్యూస్,మాచర్ల, సెప్టెంబర్ 17;**

మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి భారతీయ జన ఔషది కేంద్రాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య సందర్శన చేసి , నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంజయ్య ను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గణేషుడి నిమజ్జన కార్యక్రమం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, సెప్టెంబర్ 17;**

వినాయక చవితి పండుగ సందర్భంగా పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకున్ని ఢీజే ఆర్కెస్ట్రా పాటలతో, బాణాసంచా కాలుస్తూ గురువారం గ్రామంలో ఊరేగించిన అనంతరం అడిగొప్పల లోని సాగర్ కుడి కాలువలో నిమజ్జనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు రాయంకుల కృష్ణ , నలబోతుల రవి, అలవాల రామారావు, నలబోతుల పూర్ణయ్య, చిన్న కనకయ్య కార్యకర్తలు ముష్టిపల్లి బాబు, గుర్రపుశాల గురవయ్య,



గుర్రపుశాల పిచ్చయ్య (బద్రి), మొగిలి శ్రీను, నరేంద్ర, బయారపు తిరుపతయ్య, లక్ష్మయ్య, బయారపు గురవమ్మ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# 8వ వార్డు లోని సమస్యలను పరిశీలించిన కమీషనర్ వేణుబాబు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, సెప్టెంబర్ 17;**

మాచర్ల పట్టణంలోని 8వ వార్డు రూప్ లైన్ కాలనీ నందు నీళ్ళ సమస్య ఉన్నందున పాడైపోయిన బోరును తిరిగి రిపేరు చేయించవలసిందిగా మరియు డ్రైనేజీ కాలువలు సరిగా లేవని మాచర్ల నియోజకవర్గశీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ని వార్డు నాయకులు కోరగా ఆయన వెంటనే స్పందించి, మున్సిపల్ కమిషనర్ వేణు బాబు కి చెప్పగా వార్డు లోకి కి వచ్చి చూసి సమస్యల నిమిత్తం పనులు త్వరగా పూర్తి చేయిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని నాయకులు బుల్లి రెడ్డి , చల్లా రాజారత్నం, వంకాయలపాటి రాజీవ్, భాగం హనుమంత్, చల్లా సాంబ, పిట్ల బాబు, శ్యాంబాబు, నరేష్ మరియు వార్డు లోని ప్రజలు పాల్గొన్నారు.

# మారం ప్రసాద్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అంజయ్య



**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, సెప్టెంబర్ 17;**

ఇటీవల చనిపోయిన మాచర్ల టీడీపీ నాయకులు మారం ప్రసాద్ చిత్రపటానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య నివాళులు అర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చంటి, గణేష్ పాల్గొన్నారు.

# ఈనెల 20వ తేదీన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు




**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, సెప్టెంబర్ 17;**

నర్సరావుపేట పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలోకాసారాంబాబు మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీన ఏఐటియుసి కార్యాలయంలో ఉదయం 10 గంటలకి జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి మేడా హనుమంతరావు పాల్గొంటారని, ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధిక ధరలు స్కీం సమస్యలు భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పైన, సమస్యల పైన పోరాటాలకి సిద్ధం కావాలని కార్మికుల సమస్యల పరిష్కార లక్ష్యంగా పోరాటాలు కొనసాగించాలని, కరువు మరియు అధిక ధరలు అరికట్టాలని డిమాండ్ చేస్తూ భవిష్యత్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియు సి నాయకులు దుగ్గి బ్రహ్మయ్య, సిహెచ్. నాగేశ్వరావు, కోయి శీను, బుల్లెట్ సూర్య తదితరులు పాల్గొన్నారు.

# అశేష జనవాహిని మధ్య ఆళ్ళనాని అంతిమయాత్ర

**- రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక ఆళ్ల నాని**
**- ఆళ్ల నాని కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటాం:- నారా లోకేష్**
**- ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి నారా లోకేష్**









**జనసముద్రం న్యూస్,ఏలూరు జిల్లా,సెప్టెంబర్17**

ఆంధ్రప్రదేశ్ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఉపముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థివదేహానికి మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. గురువారం ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చేరుకున్న లోకేష్.. ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఆళ్ల నాని మృతి బాధాకరం. ఆంధ్ర రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది. నాని అన్న మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నాను. సభలో అనేక అంశాలపై ఆయనతో చర్చించేవాడిని. అయితే ఏనాడూ వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా హుందాతనంగా ఆయన వ్యవహరించేవారు“ అని లోకేష్ తెలిపారు.

రాజకీయాల్లో రాజనీతి ఉండాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆళ్ల నాని అన్న. వ్యక్తిగత దూషణలకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉండేవారు, ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల గురించి మాట్లాడేందుకే ఉపయోగించాలనే భావనతో ఆయన ఉండేవారు“ అని చెప్పారు.ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఆళ్ల నాని సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయం. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవాలి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు సేవ చేయాలని, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి నాని అన్న“ అని పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సమయంలో తాను ఆయనతో చెప్పిన విషయాలను మంత్రి గుర్తుచేశారు. “ఐదు సంవత్సరాలుగా మిమ్మల్ని దగ్గరుండి చూసిన వ్యక్తిని. మీరు ఎప్పుడూ లక్ష్మణ రేఖ దాటే వ్యక్తి కాదు. క్రమశిక్షణ అనే పాఠశాల మీది. మీలాంటి వ్యక్తులు రాజకీయాల్లో నడుచుకునే తీరును చూసి మాలాంటి యువత రాజకీయాల్లోకి రావాలని చెప్పాను“ అని లోకేష్ తెలిపారు. అలాంటి మంచి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు.

ఆళ్ల నాని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆళ్ల నాని అంత్యక్రియలు జరుగుతున్నాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి అక్కడే ఉండి అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు.

ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరపున ఆళ్ల నానికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, డా. నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీఎస్ఆర్టీసీ రీజియన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణాల కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా ప్రధాని మోడీ 76వ జన్మదిన వేడుకలు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే రాము





**జన సముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.17.**

కూటమి నాయకులతో కలిసి స్వయంగా వడ్డించి అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే....

వికసిత్ భారత్ నిర్మాత ప్రధాని మోడీకి శుభాకాంక్షలు:ఎమ్మెల్యే రాము...

మోడీ సహకారంతోనే విభజిత ఏపీ అభివృద్ధి దిశగా పయనం:ఎమ్మెల్యే

మోడీ చొరవతో అమరావతికి పునర్జీవం...వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు, పోలవరం నిర్మాణానికి మోడీ అండ

సీఎం చంద్రబాబు సైతం మోడీ పనితీరును పదేపదే ప్రస్తావిస్తారు...

మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ప్రత్యేక గుర్తింపు:రావి, శ్రీకాంత్, బిజెపి నేతలు

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను గుడివాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీజేపీ మరియు యువమోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాము స్వయంగా భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన యువమోర్చా నాయకులను ఆయన అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. వికసిత్ భారత్ నిర్మాత, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ సహకారంతో విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఆయన చొరవతో అమరావతికి పునర్జీవం లభించిందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు అండగా నిలిచారని, పోలవరం నిర్మాణం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే రాము అన్నారు. దేశ అభ్యున్నతి, ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని, సీఎం చంద్రబాబు సైతం పలు సందర్భాల్లో మోడీ పనితీరును, సానుకూల దృక్పథాన్ని ప్రస్తావిస్తుంటారని తెలిపారు. పార్టీ నాయకత్వ సమావేశాల్లో సీఎం చంద్రబాబు చెప్పే మోడీ స్ఫూర్తిదాయక ఆలోచనలను తామంతా ఆదర్శంగా తీసుకుంటున్నామని అన్నారు. విశ్వ గురువుగా గుర్తింపు పొందిన ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి, జనసేన ఇన్చార్జి శ్రీకాంత్, బిజెపి నాయకులు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, భారతీయులుగా గర్వంగా చెప్పుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మోడీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం అభినందనీయమన్నారు.

భారతదేశాన్ని ప్రపంచ పటంలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని మోడీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. 25 ఏళ్ల ప్రజా జీవితంలో దేశ సేవకు ఆయన అందించిన సేవలను కొనియాడారు.

గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, బిజెపి జిల్లా నాయకులు సురేష్ లక్ష్మీనారాయణ గాంధీ, యర్రపోతు అర్జున్, అంగడాల సతీష్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, గుడివాడ బిజెపి టౌన్ అధ్యక్షుడు ఆర్కే,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, వేసపోగు ఇమ్మానుయేలు, కంచర్ల సుధాకర్, బిజెపి నాయకులు బోనం గోపిక, లింగం చిట్టిబాబు, టిడిపి నాయకులు రామదేని వేణుబాబు, రెడ్డి షణ్ముఖ, దేవరపల్లి కోటి, కోడూరి ప్రభు, బిజెపి నాయకులు వల్రీ నాగరాజు, జి. చక్రధర్, వాసుపల్లి రాంప్రసాద్, యువమోర్చా నాయకులు గాది ఫణి కుమార్, యువమోర్చా అధ్యక్షులు మక్కపాటి సాయి, డి. కుమారి, విజయ్ స్రవంతి, జనసేన నాయకులు దాసరి మహేష్, పలువురు కూటమి నాయకులు, ఏరియా హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

# కరెంట్ స్తంభం పై ప్రమాదకరంగా విరిగి వేలాడుతున్న కరెంటువైర్ హోల్డర్లు







**- పర్యాటక కేంద్రంలో అరకొర వసతులతో ఇబ్బందులు**
**- భయాందోళనలో స్థానికులు పర్యాటకులు**

**మొగల్తూరు సెప్టెంబర్ 17**
**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్ రోడ్డులో కోస్ట్ లైన్ రిసార్ట్ సమీపంలో విద్యుత్ స్తంభాలకు సంబంధించిన కరెంటు వైర్ హోల్డర్లు విరిగి ప్రమాదకరంగా వేలాడుతుండటంతో స్థానికులు, పర్యాటకుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. రాష్ట్ర నలుమూలల నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో పర్యాటకులు రాకపోకలు సాగించే ప్రాంతంలో ఇలాంటి పరిస్థితులు నెలకొనడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ పరికరాలు, వైర్లు ప్రమాదకర స్థితిలో ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా బీచ్‌కు వచ్చే కుటుంబాలు, చిన్నారులు ఈ ప్రాంతంలో సంచరిస్తుండటంతో ప్రమాదం జరిగితే తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

పేరుపాలెం బీచ్ ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, మౌలిక వసతులు మాత్రం అరకొరగానే ఉన్నాయని పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. విరిగి వేలాడుతున్న విద్యుత్ స్తంభం హ్యాంగర్లను వెంటనే తొలగించి, ప్రమాదకర విద్యుత్ స్తంభాలను పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పర్యాటకుల భద్రతకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram